

# అయ్యో..'మహాలక్ష్మి'

- బస్సుల్లో పెరిగిన ఓవర్ లోడ్
- సీటు దొరికితే అదృష్టమే
- సమయపాలన కరవు
- నిత్యం ప్రయాణికులకు ఇబ్బందులే
- బస్సుల సంఖ్య పెరిగితేనే సమస్య తీరేది

3లో..

- పెద్దపల్లి ప్రతినిధి(నినాదం):

విడాకులు తీసుకొని
# ఉద్యోగం చేయండి

- ఎన్నాళ్లు కొట్లాడినా..లాయర్లకే లాభం
- ఉన్నత విద్యావంతురాలైన మహిళకు సిజెఐ సూచన

**న్యూఢిల్లీ, నినాదం:**

2లో..

వైవాహిక బంధంలో వివాదాలకు సంబంధించిన ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారంలో సుదీర్ఘ న్యాయపోరాటం వల్ల అది న్యాయవాదులకే ప్రయోజనంగా మారుతుందని అన్నారు. అందువల్ల పరస్పర సమ్మతితో విడాకులకు అంగీకరించాలని ఆ దంపతులకు సూచించారు.


WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, అక్టోబర్ 1, 2024 | సంపుటి - 21 | సంచిక 14 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupati, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




జగిత్యాల రేషన్ మాఫియా గుట్టు

# కంచే చేనుమేసినట్టు

## 'శ్రీనివాసు'ని కరుణతో కొత్తరకం దందా

## అధికారుల డైరెక్షన్ లో అక్రమార్కుల యాక్షన్

## 'పౌలాస' కనుసన్నల్లో 'కొండె'క్కుతున్న బియ్యం

- టార్గెట్ డీలర్లు, మాటవినని వారిపై దాడులు
- రఘురాముల కోట... త్రిమూర్తులకు వాటా
- నేడు షురూ కానున్న ఈనెల విధ్వంసం

**ప్రత్యేక ప్రతినిధి జగిత్యాల నుంచి (నినాదం):**

దొంగా పోలీసు బాహాటంగా ఏకమవుతారా? కూర్చున్న చెట్టుకొమ్మను ఎవరైనా నరుక్కుంటారా? అడ్డుకోవాల్సిన అధికారే అక్రమార్కులకు కొత్త సలహాలిస్తాడా అంటే అక్కడ అవుననే సమాధానం వస్తోంది. ప్రభుత్వంలోని ఓ శాఖ ద్వితీయ స్థాయి అధికారి పూర్తిగా తన బాధ్యతను విస్మరించాడు. స్థానికంగా గల ఓ ఇద్దరు అక్రమార్కులతో చేతులు కలిపి సొంత శాఖకు చెందిన నిధులనే కొల్లగొడుతాడు. ఆపై వాటిని ఆ ఇద్దరు దొంగలతో కలిసి నెల మామూళ్లు,పర్సంటేజీల రూపంలో పంచుకుంటున్నాడు.జగిత్యాల జిల్లా సివిల్ సప్లై శాఖకు చెందిన



పై తతంగాన్ని నినాదం టచ్ చేసింది.ప్రత్యేక కథనంగా కళ్ల ముందుంచింది.

2లో..

### ఒకరికొకరు త్రిమూర్తులు..

జిల్లాలోని గొల్లపల్లి దారిలో గల రఘురాముల కోట ప్రాంతంలో ఓ పాత రైస్ మిల్ కలదు. ఏండ్ల తరబడి రేషన్ అక్రమ రవాణాలో ఆరితేరిన దాని యజమాని దానినుండి గుట్టుచప్పుడు కాకుండా నిరంతర రేషన్ దందా సాగిస్తున్నాడు.


రఘురాములకోట
అందరికీ వాటా
కొండంత అండతో కొనసాగుతున్న దందా
- అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

జగిత్యాలలో ఆగని రేషన్ అక్రమ రవాణ | అంతా తెలిసినా అడ్డుకుంటలేరు

రవాణా వేళలు..అక్రమ లీలలు

నినాదం

Ninadam Telangana Page 1 27 Sep 2024
https://epaper.ninadam.co.in/clip/250659



# డిజిటల్ కార్డులపై క్షేత్రస్థాయి పరిశీలన

- 3వ తేదీ నుంచి 7 వరకు..
- అధికారులతో మరోమారు సిఎం రేవంత్ సమీక్ష

## ఢిల్లీకి వెళ్లిన సిఎం

**హైదరాబాద్,సెప్టెంబర్ 30(నినాదం):**

కుటుంబ డిజిటల్ కార్డుల పంపిణీ సమయంలో కుటుంబ సభ్యులు అంగీకరిస్తేనే కుటుంబం ఫొటో తీయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం గుర్తించిన కుటుంబాన్ని నిర్ధరించాలన్నారు. కుటుంబ డిజిటల్ కార్డులపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. డిజిటల్ కార్డుల కోసం సేకరించే వివరాలను అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్టోబరు 3 నుంచి 7 వరకు పైలట్ ప్రాజెక్టులో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలు, 238 ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలి. తరువాయి2లో..



దేవుడిని రాజకీయాలకు
# దూరంగా ఉంచండి

## శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు

2లో..

- లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా
- వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు
- ప్రస్తుత పరిస్థితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలు
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



అక్టోబర్ 9న డీఎస్సీ
# నియామక పత్రాలు

- డిఎస్సీ ఫలితాలు విడుదల
- 55 రోజుల్లోనే డీఎస్సీ రిజల్ట్ ఇచ్చాం
- సిఎం రేవంత్ రెడ్డి

అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు.

2లో..





శని,ఆదివారాల్లోనే కూల్చివేతల
# మతలబు ఏంటి

## కూల్చివేతలకు ముందు ఓనర్లకు సమయం ఇవ్వరా

## చట్టప్రకారం నడుచుకోక పోతే హైడ్రాపైనే స్టే విధిస్తాం

- హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం
- వచ్చేనెల 15 వరకు విచారణ వాయిదా

**హైదరాబాద్, నినాదం:**

హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్‌పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మీరు ఎందుకు పని చేయాలని ప్రశ్నించింది.

4లో..

మూసీ సుందరీకరణకు
# హైడ్రాకు సంబంధం లేదు

- మూసీలో మార్కింగ్ కూడా మేం చేపట్టడం లేదు
- ఇదంతా మూసీ రివర్ ఫ్రంట్ కార్యక్రమన్న రంగనాథ్

మూసీ సుందరీకరణపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. నదికి ఇరువైపులా సర్వేలతో హైడ్రాకు సంబంధం లేదన్నారు. మూసీ నది పరిధిలో నివసిస్తున్న వారిని హైడ్రా తరలించడం లేదని, నదిలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టడం లేదన్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని, మూసీ సుందరీకరణ అనేది ప్రత్యేక ప్రాజెక్టని చెప్పారు. దానిని మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతోందని వెల్లడించారు.



**హైదరాబాద్,సెప్టెంబర్ 30(నినాదం):**

మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఆందోళనలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ ఇచ్చారు. నదీ పరివాహక ప్రాంతంలో నివాసితుల భద్రత, పునరావాసం, కూల్చివేతలకు సంబంధించిన వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, కమిషనర్ కొన్ని ముఖ్యమైన వివరాలను వెల్లడిరచారు. మూసీ నదికి ఇరువైపులా జరుగుతున్న సర్వేలు హైడ్రాకు సంబంధించినవి కాదని స్పష్టంగా అవగాహన చేయాలని కోరారు. ఈ సర్వేలు హైడ్రా చట్టం లేదా ప్రాజెక్టుకు సంబంధించినవి కాదని తెలిపారు. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను హైడ్రా తరలించడం లేదని ఆయన స్పష్టం చేశారు. నివాసితులపై జరుగుతున్న ఇబ్బందులు తప్పనిసరిగా నివారించబడాలని హైడ్రా సంస్థ భావిస్తోందన్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఎలాంటి ఇళ్లపై హైడ్రా మార్కింగ్ చేయడం లేదని ఆయన తెలిపారు. 2లో..

మూసీ రివర్ ఫ్రంట్
# పెద్ద స్కామ్

లక్షన్నర కోట్లు పెట్టి ఏం సాధిస్తారు

## ఇళ్లు ఇస్తామని..ఇప్పుడు కూలుస్తారా

## మూసీలో పట్టాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ



- నమామి గంగే ప్రాజెక్టుకే 40వేల కోట్లు
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్ 30(నినాదం):**

మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని ఉద్దరిస్తారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామీ గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమామీ గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసింది.

2లో..

50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ.1.50లక్ష లకోట్ల ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి. దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ? చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా? అని అడుగుతున్నానన్నారు.



## పూలపండుగ వచ్చేసింది..

- రేపటి నుంచి బతుకమ్మ వేడుకలు
- తొమ్మిది రోజుల పాటు పల్లెల్లో సందడి
- పుట్టింటికి చేరుతున్న ఆడబిడ్డలు
- తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

4లో.. జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

## కాశ్మీర్‌లో నేడు తుదివిడత పోలింగ్

ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఇసి 4లో..

**న్యూఢిల్లీ,సెప్టెంబర్30(నినాదం):** జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మూడోవిడత పోలింగ్ మంగళవారం జరుగనుంది. ఈ మేరకు ఇసి అన్ని ఏర్పాట్లు చేసింది. మూడో విడత పోలింగ్ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కీలక సూచన చేశారు.

## అవినీతితో కంపు కొడుతున్న కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు

2లో..

కాళేశ్వరం పేరుతో బిఆర్ఎస్ రూ.లక్ష కోట్ల అవినీతి | హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## జగిత్యాల రేషన్ మాఫియా గుట్టు
# కంచే చేనుమేసినట్టు

**మొదటిపేజీ తరువాయి**

స్థానిక రేషన్ డీలర్ల సంఘానికి చెందిన ఓ నేత,సంబంధిత శాఖకు చెందిన ఓ ద్వితీయ స్థాయి అధికారి మొదలగు ఈ ముగ్గురూ కలిసి ఓ కొత్తరకం దందాకు తెరలేపారు. దాని ప్రకారం డీలర్ల సంఘం నేత స్థానికంగా ఉన్న డీలర్లలందరినీ ఆధీనంలోకి తీసుకుంటాడు.వారు ప్రతినెలా బియ్యాన్ని 'కోట' వద్ద గల తమ మిల్లుకే పంపేలా సెట్ చేస్తాడు.ఈ క్రమంలో ఎవరైనా మాట వినకుంటే ఇతని చేతిలోని అస్త్రాన్ని ప్రయోగిస్తాడు. అతనే సమాచారమిచ్చి వీరి పార్టనరయిన అధికారితో ఆ డీలర్లపై దాడులు చేయిస్తాడు.మొత్తానికి ఆపై ఎలాగోలా వారిని తన రూటుకు తెచ్చుకుంటాడు.ఆపై నిర్ణీత సమయాల్లో ఇలా పెద్దమొత్తంలో మిల్లుకు చేరిన బియ్యాన్ని అనకొండగా పేరున్న మిల్లు యజమాని ఊరు దాటిస్తాడు. ఇలా త్రిమూర్తుల కుయుక్తులు జిల్లాలో రాజ్యమేలుతున్నాయి.

### నేటినుండి షురూ..

ఇలా మొదలైన వీరి రహస్యవ్యాపారం ప్రతినెలా ఒక్కక్కరికి లక్షలాది రూపాయలు తెచ్చిపెడుతోంది. కంచే చేను మేసినట్టు అడ్డుకోవాల్సిన అధికారే అక్రమార్కులకు బిజినెస్ పార్టనర్ కావటంతో సదరు దందాకు అడ్డేలేకుండాపోయింది. అక్రమ నిల్వలు,రవాణాపై ఎపుడైనా సమాచారమొస్తే, వెళ్ళి నామమాత్రం క్వాంటిటీ పట్టుకున్నట్లు చూపటం,పెద్దమొత్తాన్ని అప్పటికప్పుడు మాయంచేయించటం, దానిలోంచీ సగం ప్రాఫిట్ తీసుకోవటం సదరు అధికారికి గల ఒప్పందం.ఇలా ఎవరి లాభం వారిదన్నట్లు ఈ త్రిమూర్తుల సమిష్టి దందా నిరంతరం కొనసాగుతోంది. డీలర్లకు నేటినుండి కొత్త స్టాకు వస్తుండటంతో ఈరోజు నుండి ఈ నెల దందా షురూ కానుంది. కాగా కలెక్టర్ చొరవచూపితే తప్ప వీరి దందాకు అడ్డుకట్టపడే అవకాశమే లేదని, ఆ దిశగా జిల్లా బాస్ దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

## విడాకులు తీసుకుని ఉద్యోగం చేయండి

తమ జంట మధ్య వివాదానికి సంబంధించిన కేసును మరో కోర్టుకు బదిలీ చేయాలంటూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈసందర్భంగా సదరు మహిళ విద్యార్హతలను చీఫ్ జస్టిస్ అడిగారు. తాను ఎంటెక్ పూర్తిచేసి, అమెరికా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందినట్లు ఆమె సమాధాన మిచ్చారు. అయితే, ప్రస్తుతానికి తానేమీ ఉద్యోగం చేయట్లేదని పేర్కొన్నారు. దీనికి సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ స్పందిస్తూ.. మీరు విద్యావంతులు. ముందు మంచి ఉద్యోగం సంపాదించండి. ఈ కేసులో మీరు 10 ఏళ్లయినా న్యాయపోరాటం చేయగలరేమో..! కానీ దానివల్ల కేవలం న్యాయవాదులకే ప్రయోజనం కలుగుతుంది. మీరెందుకు పరస్పర సమ్మతితో విడాకులు తీసుకునేందుకు అంగీకరించ కూడదు మీరు అందుకు అంగీకరిస్తే కేసును మూసేస్తాం. మీరు వైవాహిక బంధాన్ని తిరిగి కొనసాగించే పరిస్థితుల్లో లేరని స్పష్టమవుతోంది. మీరు నిరక్షరాస్యులైతే కేసు వేరేగా ఉండొచ్చు. కానీ మీరు చదువుకున్నవారు.. ఉద్యోగం సంపాదించ గలరు అని ఆ మహిళకు సూచించారు.




## డిజిటల్ కార్డులపై క్షేత్రస్థాయి పరిశీలన

కొత్త సభ్యులకు జత చేసి, చనిపోయిన వారిని తొలగించాలి. పైలెట్ ప్రాజెక్టులో ఎదురైన వివరాలతో నివేదిక తయారు చేయాలి. కుటుంబ సభ్యుల వివరాల మార్పులు చేర్పుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేక, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**ఢిల్లీకి వెళ్లిన సిఎం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీకి బయల్దేరారు. ఇటీవల జమ్మూకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మంగళవారం ఆయన పరామర్శించనున్నారు. ఆ తర్వాత దిల్లీలోని పార్టీ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం తీసుకోవడం వెనక ఉన్న కారణాలను ఆయన అధిష్ఠానానికి వివరించే అవకాశముంది.

## దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

న్యూఢిల్లీ: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడిరది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తిరుమల లడ్డూ వివాదంపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి నట్లు ఆరోపణలు నేపథ్యంలో ఈ అంశంలో నిజం నిగ్గూ తేల్చాలంటూ బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిపింది. తత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ నివేదిక స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘోర అపచారం జరిగిన నేపథ్యంలో శ్రీవారి ఆలయంలో శాంతి హోమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. అలాగే సంప్రోక్షణ కార్యక్రమాన్ని సైతం చేపట్టింది. అందులోభాగంగా ఆనంద నిలయంతో పాటు తిరుమల మాఢవీధుల్లో సైతం సంప్రోక్షణ నిర్వహించింది. మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారాన్ని ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరపాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. గుంటూరు ఐజీ సర్వ శ్రేష్టి త్రిపాఠి నేతృత్వంలో సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో శనివారం సిట్ బృందం తిరుమల చేరుకుని.. తన దర్యాప్తును ప్రారంభించింది.

## కాశ్మీర్‌లో నేడు తుదివిడత పోలింగ్

ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ జరుగనుంది. తొలి రెండు విడతల్లో రికార్డు స్థాయిలో పాల్గొన్న ఓటర్లకు రాజీవ్ కుమార్ అభినందనలు తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 58.58 శాతం పోలింగ్‌తో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతాన్ని పోల్చారు. మొదటి విడతలో 61.38 శాతం, రెండో విడతలో 57.3 శాతం పోలింగ్ నమోదైనట్టు చెప్పారు. ఓటింగ్ శాతం, అభ్యర్థుల సంఖ్య, ప్రచారం గణనీయంగా పెరగడాన్ని తాము గమినించామని, రెండు విడతల్లోనూ ఎన్నికలను బహిష్కరించడం కానీ, రీపోలింగ్ కానీ చోటుచేసుకోలేదన్నారు. ఓటర్ టర్నవుట్ చరిత్రాత్మకమని చెప్పారు. మూడో దఫా పోలింగ్‌లోనూ గరిష్టంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సెప్టెంబర్ 18, 25 తేదీల్లో మొదటి రెండు విడతల పోలింగ్ జరుగగా, మంగళవారంనాడు 40 నియోజకవర్గాల్లో తుది విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

### ఇజ్రాయిల్ దాడులతో పెరుగుతున్న ఆందోళనలు



**న్యూఢిల్లీ, నినాదం:**

ఇజ్రాయెల్ హిజ్బుల్లా అగ్రనాయకత్వాన్ని అంతమొందిస్తూ వస్తోంది. సెప్టెంబర్ 27న హిజ్బుల్లా గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను చంపేసింది. గత వారంలో వైమానిక దాడుల్లో 7 మంది కీలక కమాండర్‌లను హతమార్చింది. టెర్రర్ గ్రూప్ సెంట్రల్ కౌన్సిల్‌లోని సీనియర్ సభ్యుడు నబిల్ కౌక్‌ను కూడా చంపేశారు. భీకర దాడులు కొనసాగుతున్నప్పటికీ హిజ్బుల్లా దళాలు ప్రతిఘటిస్తూనే ఉన్నాయి.హిజ్బుల్లా నేత నస్రల్లా మరణం తరువాత మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగాయి. నస్రల్లా మృతితో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చారు. దక్షిణ బీరుట్‌లోని హిజ్బుల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడులు చేసిన తర్వాత ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఇరాన్ అధికారులు తెలిపారు. నస్రల్లాను అంతమొందించడంతో ఖమేనీని సురక్షిత ప్రదేశానికి తరలించారు. లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలోని ఓ నివాస భవనంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడిరది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్(ఎఆఈ) దాడులు చేయడం ఇదే తొలిసారి. కోలా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్ భవనం పైఅంతస్తుపై ఐడీఎఫ్ బాంబులు ప్రయోగించింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసిన ఇజ్రాయెల్.. ఇప్పుడు నివాస సముదాయాలపైనా విరుచుకుపడటంతో ప్రాణనష్టం మరింత పెరిగే అవకాశం ఉంది.లెబనాన్‌లోని హిజ్బుల్లా లక్ష్యాలపై ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులు జరిపింది. తాజా దాడిలో 100 మందికి పైగా మరణించారు.350 మందికి పైగా గాయపడినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. శనివారం జరిగిన వైమానిక దాడుల్లో 33 మంది మృతి చెందగా, 195 మంది గాయపడ్డారు. గత రెండు వారాలుగా లెబనాన్‌లో ఐడీఎఫ్ జరుపుతున్న దాడుల్లో మృతుల సంఖ్య మొత్తంగా వెయ్యి దాటినట్లు తెలుస్తోంది. శుక్రవారం రాత్రి 9:30కు ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో నస్రల్లా మరణించినట్లు హిజ్బుల్లా శనివారం ప్రకటించింది. బీరుట్‌లోని హిజ్బుల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ సైన్యం 80 టన్నుల బాంబుతో దాడి చేసింది. నస్రల్లా తన కుమార్తెతో అక్కడ ఉన్నాడని తెలిసింది. బాంబు దాడి అనంతరం.. ఇజ్రాయెల్ సైన్యం తన సోషల్ మీడియా ఖాతాలలో 'హసన్ నస్రల్లా ఇకపై ప్రపంచాన్ని భయపెట్టలేడు' అని పోస్ట్ చేసింది.

### పశ్చిమాసియా పరిణామాలు నెతన్యాహుతో మోడీ సంభాషణ

కొంతకాలంగా లెబనాన్‌లో వరుస దాడులు చేపట్టి.. హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లా సహా కీలక కమాండర్లను ఇజ్రాయెల్ హతమార్చిన విషయం తెలిసిందే. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ ద్వారా సంభాషించారు. పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఇటీవలి పరిణామాలపై చర్చించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో చోటుచేసుకున్న ఇటీవలి పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడాను. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదు. స్థానికంగా ఉద్రిక్తతలు తీవ్రతరం కాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు బందీలందరిని సురక్షితంగా విడుదల చేయడం చాలా ముఖ్యం. వీలైనంత త్వరగా శాంతి, స్థిరత్వాల పునరుద్ధరణ ప్రయత్నాలకు మద్దతు ఇచ్చే విషయానికి భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



## మూసీ సుందరీకరణకు హైడ్రాకు సంబంధం లేదు

**మొదటిపేజీ తరువాయి**

ఇది నివాసితుల కష్టాలను, అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చేయబడిన నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్నదని, ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా నదీ పరివాహక ప్రాంతాన్ని అందంగా మార్చడం, పర్యావరణ సురక్షణపై దృష్టిసారించడం ద్వారా స్థానిక ప్రజలకు ప్రయోజనాలు అందించడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ ప్రకటనలు, వాస్తవాలను స్పష్టం చేసేందుకు, ప్రజల భద్రతా ఆశలపై హైడ్రా సంస్థ కట్టుబడినట్టు తెలియజేయడానికి ఒక ప్రయత్నమన్నారు. ప్రజలు భద్రత కోసం కృషి చేయాలని, వాటిని మరింత నిశ్చితంగా, సహాయకరంగా చూడాలని కమిషనర్ కోరారు. ప్రజల, హైడ్రా సంస్థ మధ్య అనుబంధాన్ని మెరుగుపరచడం, స్థానిక అభివృద్ధికి దోహదం చేయడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని.. ఆయన సూచించారు.



## మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్

**మొదటిపేజీ తరువాయి**

ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ.40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ.40వేలుకోట్లు. మున్సిపల్ మంత్రిగా నేను ఎనిమిదేళ్లు పని చేశాను. కూల్చాల్సి వస్తే.. మొదట కూల్చాల్సింది హైడ్రా కమిషనర్ ఆఫీస్‌ను. కమిషనర్ ఎక్కడ కుసున్నడో.. బుద్ధ భవన్ నాలామీదున్న ఉన్నది. దాంట్లోనే ఎలక్షన్ కమిషనర్ ఉన్నడు. హైడ్రా కమిషనర్ ఉన్నరు. అందులో ఉమెన్స్ కమిషన్ ఉన్నది. మొదట ఆ భవనం కూల్చాలి. రెండోది ఏ జీహెచ్‌ఎంసీ పర్మిషన్‌లు ఇస్తదో.. ఆ జీహెచ్‌ఎంసీ కార్యాలయాన్ని కూల్చాలి. జీహెచ్‌ఎంసీ ఆఫీస్ కూడా నాలాపైనే ఉన్నది. మరి ఇతరులకు సుద్దులు చెప్పే ముందు ఇక్కడి నుంచే మొదలిపెట్టాలి. నాకు తెలిసి సీఎంకి అవకాశం ఇస్తే.. కొత్తగా కట్టుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం కూలుస్తడు. ఆయనో లక్ష్యం పెట్టుకున్నడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా పెట్టుకున్నడు. సెక్రటేరియట్ చూడంగనే అందరికీ కేసీఆర్ గుర్తుకు వస్తడు. . ఇబ్బంది పడుతుంటే.. నిన్న మొన్నటి వరకు డైలాగ్‌లు కొట్టిన మీ అధినాయకులు ఎక్కడా? మీ రాహుల్ గాంధీ యేడీ? మీ ప్రియాంక గాంధీ ఎక్కడ? అని ప్రశ్నించారు. కాళేశ్వరం అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఒక పంటకు 40లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్టు. పరిశ్రమలకు 10శాతం నీళ్లు వస్తాయి. హైదరాబాద్ మహానగరంతో పాటు వేలాది




గ్రామాలకు తాగునీరు ఇచ్చే ప్రాజెక్టు. కాళేశ్వరంతో తాగునీటి సమస్య పోయింది. హైదరాబాద్‌కు తాగునీటి సమస్య రానే రాదు. ఇప్పటికే మూసీ కింద ఉన్న ఆయకట్టు కాకుండా కొత్తగా ఏమన్న వస్తుందా? మూసీ ప్రాజెక్టులో రిజర్వాయర్ ఉన్నదా? పంప్ హౌస్ ఉన్నదా? అండర్‌గ్రౌండ్ టన్నెల్ ఉన్నదా? ఏం లేకున్నా రూ.1.50లక్షల కోట్లంటే స్కామ్ కాదా? అని తెలిపారు.

**థేమ్స్ నదికి కూడా ఖర్చుపెట్టింది దాదాపు రూ.40వేలకోట్లు.**

వీటన్నింటికంటే అద్భుతాన్ని ఆవిష్కరిస్తానంటే.. రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంత? రాష్ట్ర ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఎంత? ఎవరి కోసం మూసీ ప్రాజెక్టు చేపడుతున్నవ్ చెప్పాలి. ఇంత వరకు రైతుబంధు దిక్కులేదు. కొత్త హామీలు కాదు.. ఇచ్చిన హామీలు ఏమయ్యాయంటూ.. పెన్షన్లు ఎగ్గొట్టావంటే చెప్పేటోడు లేడు' కేటీఆర్ మండిపడ్డారు.వంద రోజుల్లో చేస్తామన్న పనులను 300 రోజులు దాటినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. వంద రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని పత్రికల్లో ప్రకటనలు సైతం ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయలేదన్నారు. మూసీ పరివాహక ప్రజల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తోన్న తీరు సరైంది కాదు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇళ్లకు పట్టాలు వచ్చాయని పలువురు ప్రజలు చెప్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసినప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకు చెప్తున్నారని పేదలు అడుగుతున్నారు. గతంలో 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. చెరువులకు హద్దులు ఎందుకు గుర్తించలేదన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని అన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు కానీ.. కూల్చుతామని ఎన్నికల ముందు చెప్పారా? సాగరహారం లాంటి ఉద్యమాలు మళ్లీ రావాల్సిన అవసరం ఉంది. ప్రజలు తిరగబడితే మంత్రులు ఊళ్లల్లో కూడా తిరగలేరు. పేద ప్రజల ఇళ్లను ఇలా కూల్చేస్తూ ఉంటే మేం చూస్తూ ఊరుకోం. ఇకపై బుల్డోజర్లకు భారాస నేతలు అడ్డుగా ఉంటారని కేటీఆర్ హెచ్చరించారు.

## అవినీతితో కంపు కొడుతున్న కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లు

కరీంనగర్ :

బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతితో కంపు కొడుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కరీంనగర్ లో బండి సంజయ్ మాట్లాడారు. కాళేశ్వరం పేరుతో బిఆర్‌ఎస్ రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడితే, మూసీ పేరుతో కాంగ్రెస్ రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి తెరతీసిందని ఆరోపణలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలకే పైసల్లేవు కానీ మూసీ ప్రక్షాళన పేరుతో అప్పు తెచ్చి దోచుకునేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమయ్యారని విమర్శలు గుప్పించారు. హైడ్రా తీరుతో ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ప్రజలకు నిలువ నీడ లేకుండా చేయడమే ఇందిరమ్మ పాలనా? అని ప్రశ్నించారు. అయ్యప్ప సొసైటీ కూల్చివేత పేరుతో బిఆర్‌ఎస్ వసూళ్లకు పాల్పడిరదని, హైడ్రా పేరుతో కాంగ్రెస్ వసూళ్లకు తెరతీస్తోందని, పేదల ఇండ్లను కూలిస్తే హైడ్రాను అడ్డుకుంటామని బండి సంజయ్ హెచ్చరించారు. కుటుంబ వారసత్వ పార్టీలంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని, తమిళనాడులో తండ్రి ముఖ్యమంత్రి?కొడుకు డిప్యూటీ సిఎం అయ్యారని, కాంగ్రెస్, బిఆర్‌ఎస్, డిఎంకెతో సహా కుటుంబ పార్టీల్లో కార్యకర్తలకు ముఖ్య పదవులు ఇవ్వరా? అని ప్రశ్నించారు. కుటుంబ, వారసత్వ పార్టీలను బొంద పెట్టాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

### కాళేశ్వరం అవినీతిపై దేశమంతా తెలుసు

**తప్పులు కప్పిపుచ్చుకునేందుకే బిఆర్‌ఎస్ ఆరోపణలు మండిపడ్డ మంత్రి సీతక్క**

హైదరాబాద్ :

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో భారాస చేసిన అవినీతి దేశమంతా తెలుసని మంత్రి సీతక్క పేర్కొన్నారు. భారాస పాలనలో జరిగిన తప్పిదాలను కనుమరుగు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత పదేళ్లలో మూసీ పరివాహకంలో ఎన్నో అక్రమ కట్టడాలు వెలిశాయన్నారు. కొందరు చెరువుల మధ్యలో భవనాలను నిర్మించారన్నారు. మూసీ పరివాహకంలో ఎక్కువగా నేతల భవనాలే ఉన్నాయని, వాటిని పేదలకు అ\ దదెకు ఇచ్చారని విమర్శించారు. మూసీలో ఆక్రమణలతో అందరికీ ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు.

# అక్టోబర్ 9న డీఎస్సీ నియామక పత్రాలు

**హైదరాబాద్,సెప్టెంబర్30(నినాదం):**

అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ ప్రక్రియ నియామక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్స్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వంద నియోజక వర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి గ్రెటెడ్ స్కూల్స్ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదేళ్లలో కేసీఆర్ టీచర్ల పదోన్నతులు, బదిలీలు ఎందుకు చేయలేదని నిలదీశారు. దీని వల్ల టీచర్లలో నిరాశ ఏర్పడిరదని చెప్పారు. 36వేల మంది టీచర్ల బదిలీలను ఎలాంటి విమర్శలు లేకుండా తాము పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదని.. దాని వల్ల కొంత సమస్యలు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.



# మూసీ ప్రజల ఆగ్రహావేశాలను గుర్తించాలి !

సంపాదకీయం

ఏ ప్రభుత్వం వచ్చినా..తమ ప్రాధాన్యాలనే ఎంచుకుంటున్నారు తప్ప ప్రజల ఎజెండాతో ముందుకు పోవడం లేదు. ప్రజలకు ఏం చేస్తే మేలు కలుగుతుంది..దీర్ఘకాల సమస్యలను ఎలా పరిష్కరించాలి అన్న ధ్యాస కాని, పట్టుదల కానీ ఉండడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే ఉంది. ఒక్కరి నాయకత్వంలో ప్రభుత్వం నడవడం లేదని తేలిపోయింది. మంత్రులు ఎవరికివారు ముందుకు సాగుతు న్నారు. ఎవరికి తోచిన ప్రకటనలు వారు చేస్తున్నారు. సమిష్టిగా నిర్ణయాలు జరగడం లేదన్న ప్రచారం వస్తోంది.రుణమాఫీ విషయంలో స్పష్టత లేకుండా పోయింది. రేషన్ కార్డుల్లో స్పష్టత లేదు. అనర్హుల కార్డులు తొలగించే చర్యలు కానరావడం లేదు. బియ్యం ధరలను పెంచడం లేదు. ఆరోగ్యశ్రీపైనా స్పష్టత లేదు. ఆస్పత్రులను బలోపేతం చేస్తే ఆరోగ్యశ్రీ అవసరం లేకుండా చేయవచ్చు. కానీ అలాంటి కార్యక్రమాలు కదలడం లేదు. అక్రమ నిర్మాణాలపైనా స్పష్టత కానరావడం లేదు. హైడ్రా చేపట్టిన కొన్ని కూల్చివేతలపై ప్రజల్లో స్పందన వచ్చిది. కానీ మూసీ కూల్చివేతల సరికి వచ్చే సరికి వ్యతిరేకత పెరుగుతోంది. మూసీ సుందరీకరణ ఎంత ముఖ్యమో..అక్కడి ప్రజల జీవనం కూడా అంతే ముఖ్యం. వారి అస్తుల రోణ కూడా అంతే ముఖ్యం అని తొలుత గుర్తించాలి. అంటే సామాన్యుల విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సి ఉంది. గత 20 ఏళ్లుగా ఆక్రమణలను చూసీ చూడనట్లుగా వదిలేసి ఇప్పటికిప్పుడు ప్రజలను రోడ్డున పడేస్తామంటే సరికాదు. బ్యాంక్ లోన్లపై ప్రభుత్వం ఏం చేయబోతుందో చెప్పడం లేదు. జాగాలు అమ్మినవారు ఎవరు..రిజిస్ట్రేషన్ చేసిన వారు..కరెంట్ ఇచ్చిన వారు,నల్లా ఇచ్చిన వారంతా ప్రభుత్వాధకారులే అని మరవరాదు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆచరణ సాధ్యమయ్యే పనులే చేపట్టాలి. చెరువులు, జలాశయాల పరిరక్షణ అవసరమే. అంత మాత్రాన ఈ విషయంలో సామాన్యుల జీవితాలు కూడా ముఖ్యమేనని గమనించాలి. మూసీలో ఆక్రమణల పేరిట వేలాది ఇళ్లు కూల్చడం ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తుంది. హైడ్రా చర్యల వల్ల ఏ పాపం తెలియని వాళ్లు నిరాశ్రయులు అవుతున్నారు. ఫాం హౌజ్‌లను, అతిథి గృహాలను నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తే కూల్చినా ఫర్వాలేదు. అన్ని అనుమతుల తో పేదలు, మధ్యతరగతివారు నిర్మించుకున్న ఇల్లను అదికూడా, దశాబ్దాల క్రితం నిర్మించుకున్న వాటిని తొలగించాలనుకోవడం మంచిది కాదు. ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖంను అక్రమించడం పరిపాటిగా మారింది. రాజకీయ పార్టీలు ఇందుకు బాధ్యత వహించాలి. ఈ చర్యలను ఇకముందు ప్రోత్సహించకుండా చూసుకోవాలి. మూసీ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనుకోవడంలో తప్పు లేదు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం కూడా తప్పుకాదు. అయితే... దశాబ్దాలుగా మూసీలో ఆక్రమణలు జరిగాయి. వేలాది మంది ఇళ్లను నిర్మించుకున్నారు. ఫాం హౌస్‌ల కూల్చివేతలు జరిగినప్పుడు ప్రజల్లో సానుకూల స్పందన ఏర్పడిరది. అయితే, హైడ్రా దూకుడు పెంచి సామాన్య ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను కూడా కూల్చివేయడం ప్రారంభించగానే ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది. చెరువులు, జలాశయాల ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్లను ముందుగా నిర్ణయించకుండా, ఇతర శాఖల అనుమతులతో నిర్మించుకున్న ఇళ్లను కూల్చడం సమర్థనీయం కాదు. అందుకే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోంది. దీనిని విపక్షాలు కూడా అవకాశంగా తీసుకుంటున్నాయి. దీంతో హైడ్రా చర్యలకు మొదటికే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తున్న చర్యల విషయంలో ఆచితూచి అడుగు వేయాల్సి ఉంటుంది. మరోవైపు మూసీనది ప్రక్షాళన పేరుతో జనావాసాలను ఖాళీ చేయించడంపై కూడా ప్రజల్లో ఆగ్రహావేశాలు నెలకొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. క్షేత్రస్థాయిలో విషయాలను తెలుసుకోవాలి. కూల్చివేతలకు తాత్కాలికంగా విరామం ప్రకటించాలి. మొత్తం పరిస్థితిని సమీక్షించాలి. రెండు రోజుల క్రితం సంగారెడ్డి వద్ద ఎవరో చెరువులో నాలుగు అంతస్తుల భవనం నిర్మించుకున్నారు. అలాంటి వాటిని కూల్చగానే ప్రజలు హర్షించారు. మూసీ ఆక్రమణలు జరగడానికి గత ప్రభుత్వాలే కారణం. సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. రాజకీయ పార్టీలు ఒత్తిళ్లు తెచ్చి ఆక్రమణల కు పాల్పడి నిర్మించుకున్న కాలనీలకు ఆయా శాఖల అధికారులతో నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను సమకూర్చాయి. ఓట్లకోసం ఖాళీ స్థలాలను ఆక్రమింపజేయడం మన రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. ఇలా ఆక్రమిత ప్రాంతాల్లో నిర్మితమైన ఇళ్లు చేతులు మారాయి. ఇప్పుడు డబ్బు పెట్టి వాటిని కొనుగోలు చేసినవాళ్లు లబోదిబోమంటున్నారు. కూల్చివేతలపై ప్రజల్లో వ్యతిరేకత బలపడకముందే ప్రభుత్వం మేలుకోవాలి. ప్రజల్లో మరింత వ్యతిరేక వ్యాపించక ముందే ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో కూల్చివేతలు మాత్రమే జరుగుతున్నాయని, అభివృద్ధి పక్కకు పోయిందన్న వాదన వస్తోంది. నిజానికి ప్రజలకు ఏం చేస్తే బాగుంటుందో..ఏం చేస్తే రాష్ట్రం బాగుపడుతుందో అలాంటి వాటిపై దృష్టి సారించాలి. ప్రభుత్వం తలపెట్టిన మూసీ ప్రాజెక్టుపై మేధావులు, ఇంజనీర్లతో అధ్యయనం చేయాలి. ఆక్రమణలకు పాల్పడిన వారిని ముందుగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి. ఆక్రమణలకు పాల్పడి ఇళ్లు నిర్మించి విక్రయించిన వారి నుంచి జరిమానా వసూలు చేసి బాధితులకు నష్టపరిహారం చెల్లించడం వంటి చర్యలపై దృష్టిపెట్టాలి. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఆక్రమణ అనేది హక్కుగా మారింది. హైడ్రా చర్యలను తొలుత స్వాగతించిన ప్రజలు, ప్రతిపక్షాలు ఇప్పుడు వ్యతిరేకిస్తున్నారు. అంటే ప్రజలకు ఇబ్బంద ఇకలిగితే ఎవరైనా గళం ఎత్తుతారు. ఈ క్రమంలో హైడ్రాకు విధివిధానాలు ఖరారు చేయాలి. ప్రజలకు గుదిబండగా మారిన పథకాలను సమీక్షించాలి. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం వేగం పెంచాలి. గ్రామాల ప్రజలు నగరాలపై పడకుండా గ్రామాల్లో పనులు జరిగేలా చూడాలి. అక్కడ ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. అప్పుడే నగరాలపై భారం కూడా తప్పుతుంది.

# శని,ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటి

**కూల్చివేతలకు ముందు ఓనర్లకు సమయం ఇవ్వరా**

**చట్టప్రకారం నడుచుకోక పోతే హైడ్రాపైనే స్టే విధిస్తాం**

**హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం**

**వచ్చేనెల 15 వరకు విచారణ వాయిదా**



హైదరాబాద్, నినాదం:

హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్‌పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మీరు ఎందుకు పని చేయాలని ప్రశ్నించింది. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని అడిగింది. శని, ఆదివారాల్లో కూల్చివేయొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయని గుర్తు చేసింది. కోర్టు తీర్పుల విషయం కూడా తెలియదా అని తహసీల్దార్‌ను ప్రశ్నించింది. గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా? అని అడిగింది. చట్టప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దార్‌ను హెచ్చరించింది. రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు చెప్పినంత మాత్రాన అక్రమంగా ముందుకు వెళ్లొద్దు. ఇల్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా? ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురి చేస్తారా? అని ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సూచించింది. కూల్చివేతకు యంత్రాలు, సిబ్బందిని కోరడంతో సమకూర్చామని బదులివ్వగా.. చార్మినార్ కూల్చివేతకు తహసీల్దార్ యంత్రాలు, సిబ్బంది అడిగితే ఇస్తారా? అని హైకోర్టు ప్రశ్నించింది. హైడ్రా ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. ఖాళీ చేయనంత మాత్రాన అత్యవసరంగా కూల్చాల్సిన అవసరం ఏముంది?పొలిటికల్ బాస్‌లను సంతృప్తిపరిచేందుకు, పై అధికారులను మెప్పించేందుకు చట్టవిరుద్ధంగా పని చేయొద్దు. చనిపోయే వ్యక్తిని కూడా చివరి కోరిక అడుగుతారు కదా? ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా? అధికారులు చట్టవ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికెళ్తారు.. జాగ్రత్త అంటూ హెచ్చరించింది. మూసీపై కూడా 20 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతావి పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టి పెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. కానీ దాని గురించి ఏమాత్రం పట్టించుకోవట్లేదు. మాదాపూర్‌లో ప్రయాణం ఎంత సమయం పడుతుందో తెలుసు కదా? నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవోపై స్టే ఇవ్వాల్సి వస్తుంది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇళ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థ అనుమతి ఇస్తేనే ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తోంది. ఆదివారం కూల్చివేతలు వద్దని త్రిసభ్య ధర్మాసనం తీర్పు ఉంది. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా? హైడ్రా ఏర్పాటు అభినందనీయం.. పనితీరే అభ్యంతరకరం. అమీన్‌పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికరం. ఒక్క రోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదు. ఎఫ్టీఎల్ నిర్ధరించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారని హైకోర్టు ప్రశ్నించింది. విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. అప్పటివరకు యథాతథ స్థితి కొనసాగించాలని హైడ్రా, అమీన్‌పూర్ తహసీల్దార్‌ను ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పింది. ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కూల్చివేతలు హైకోర్టు తీర్పునకు వ్యతిరేకమని తెలియదా అంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు న్యాయమూర్తి ప్రశ్నించారు. అమీన్‌పూర్‌పైనే మాట్లాడాలని, కావూరి హిల్స్ గురించి అడగలేదంటూ కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని.. జంప్ చేయొద్దని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకు చర్యలు తీసుకున్నామన్నా రంగనాథ్ వివరణపై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మార్వో అడిగితే గుడ్డిగా చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఎమ్మార్వో అడిగితే చార్మినార్, హైకోర్టును కూడా కూల్చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు ఇదే విధంగా ముందుకు వెళ్తే స్టే ఇవ్వాల్సి వస్తుందన్నారు. కూల్చివేతలు తప్ప వేరే పాలసి లేదని, ఇది ప్రజల అభిప్రాయమన్నారు. ఈ సందర్భంగా కోర్టులను ఎంతో గౌరవిస్తున్నామని న్యాయమూర్తికి రంగనాథ్ తెలిపారు. మూసీపై కూడా 20 లంచ్‌మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయని న్యాయమూర్తి వెల్లడిరచారు. ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమన్వయం లేదని చెప్పారు. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచామన్నారు. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయవచ్చు కదా అన్నారు. హైడ్రా ఏర్పాటు అభినందనీయమేనని, పనితీరే అభ్యంతరకమన్నారు. అమీన్‌పూర్ ఎమ్మార్వో, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తికమరని చెప్పారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారన్నారు. ఒక్క రోజులో హైదరాబాద్‌ను మార్చాలనుకోవడం సరికాదన్నారు.

# పూలపండుగ వచ్చేసింది



**- రేపటి నుంచి బతుకమ్మ వేడుకలు**

**- తొమ్మిది రోజుల పాటు పల్లెల్లో సందడి**

**- పుట్టింటికి చేరుతున్న ఆడబిడ్డలు**

**- తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆనందోత్సహాలతో ఆడబిడ్డలు జరుపుకునే పూల పండుగే బతుకమ్మ పండుగ...తెలంగాణలో ఆడబిడ్డలు భక్తి శ్రద్ధలతో సంబురంగా బతుకమ్మ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జీవన విధానానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ తొమ్మిది రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఊరూ వాడా ఎక్కడ చూసినా సందడే కన్పిస్తుంది. అయితే ఈ ఏడాది భాద్రపద అమావాస్య అక్టోబరు 2న ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు వైభవంగా సాగి అక్టోబరు10న సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది. బతుకమ్మ సంబురాలు పల్లెల్లో అంబరాన్నంటుతాయి. దసరా (విజయ దశమి) పండుగతో కుటుంబ కోలాహలాలు, కలయికలతో ఇండ్లన్నీ నిండిపోతుంటాయి. రంగు రంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు.

**తెలంగాణలో బతుకమ్మ:**

బతుకమ్మ పండగ తెలంగాణలో ఎప్పుడు ప్రారంభమైందో చెప్పేందుకు సరైన ఆధారాలు లేవు. కానీ వేల ఏండ్లుగా కొనసాగుతోందని చెప్పేందుకు చాలా కథలున్నాయి. దీని వెనుక ఎన్నో కథలు చెబుతారు. జగన్మాత మహిషాసురుడిని చంపిన తర్వాత అలసటతో మూర్చపోయిందట. ఆమెను మేల్కొలిపేందుకు స్త్రీలంతా గుమిగూడి ప్రార్థించారట. బతుకమ్మా అంటూ పాటలు పాడారట..సరిగ్గా పదో రోజు ఆమె నిద్రలేచిందని అప్పటి నుంచి బతుకమ్మ వేడుక జరుపుకుంటున్నారని ఓ కథ ప్రచారంలో ఉంది. ఈ వేడుకలో అలిగిన బతుకమ్మ రోజు మినహా మిగిలిన రోజుల్లో అమ్మవారికి రోజుకో రకమైన నైవేద్యం సమర్పిస్తుంటారు. ఈ వేడుకల్లో పాల్గొనే తెలంగాణ ఆడబిడ్డలను చూసేందుకు రెండు కళ్లు సరిపోవు.

**తొమ్మిది రోజుల బతుకమ్మ:**

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి పుట్టింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి తయారవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ రోజు సాయంత్రం బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు. అయితే చివరి రోజు బతుకమ్మ (సద్దుల బతుకమ్మ) పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు మగవారంతా పచ్చిక బయళ్ళలోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత ఇంటిళ్ళపాదీ కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ఇందులో గునుగు పూలు, తంగెడు పూలు ముఖ్యమవుతాయి.

**బతుకమ్మ నైవేద్యాలు:**

బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీ యువకులు పాల్గొంటారు. చివరి రోజును సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు. ఇంటి నుండి తీసుకు వచ్చిన పెరుగన్నం, సత్తుపిండి (మొక్కజొన్నలు, లేదా వేరుశనగ లేదా పెసర విత్తనాలను దోరగ వేయించి, వాటిని పిండి చేసి, వాటితో చక్కెర పిండి లేదా బెల్లం, నెయ్యి తగినంత కలిపి తయారు చేస్తారు) లను ఇచ్చి పుచ్చుకొని తింటారు.

ఎంగిలి పూల బతుకమ్మ:

మహా అమవాస్య రోజు బతుకమ్మ మొదటి రోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

అటుకుల బతుకమ్మ :

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.

ముద్దపప్పు బతుకమ్మ :

ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.

నానే బియ్యం బతుకమ్మ :

నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.

అట్ల బతుకమ్మ :

అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు.

అలిగిన బతుకమ్మ :

ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు.

వేపకాయల బతుకమ్మ :

బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

వెన్నముద్దల బతుకమ్మ :

నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

సద్దుల బతుకమ్మ :

ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు. బతుకమ్మ పండుగలో తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు. ఆ రోజు బతుకమ్మలను గడిచిన రోజుల కన్నా పెద్ద పరిమాణంలో తయారు చేస్తారు. ఆ రోజు ఆఖరి రోజు కావడంతో సంబరాలు అంబరాన్నంటుతాయి. భారీ బతుకమ్మలు తయారు చేసి ఆడిపాడిన తర్వాత తీసుకెళ్లి నిమజ్జనం చేస్తారు.

## సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ

**- కలెక్టర్ రాహుల్ శర్మ**



బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఈ సంబరాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి రాజ్ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 2 నుండి బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానుండగా సోమవారం అన్ని మండలాల ఎంపిడివోలు,ఎంపీవోలు, గ్రామ పంచాయతి కార్యదర్శులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మహిళలు బతుకమ్మ ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని నిమజ్జన ఘాట్లు వద్ద విద్యుత్ ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

(ఆధ్యాత్మిక చింతన)

# శరన్నవరాత్రికి సిద్ధమైన బాసర

3నుంచి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు

భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ సరస్వతీ ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నది. వచ్చే నెల 3 నుంచి 12 వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించ నున్నట్లు అధికారులు వెల్లడిరచారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శన మివ్వనున్నారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున అక్షర శ్రీకర పూజలు జరిపిస్తే చిన్నారులు ఉన్నత విద్యావంతులు అవుతారని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా పలు సేవలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు.నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు తొమ్మిది రూపాలలో భక్తులకు దర్శనమిస్తారు. మొదటి రోజైన అక్టోబర్ 3న శైలపుత్రిగా, రెండో రోజు బ్రహ్మచారిణి, మూడో రోజు చంద్రగంట, నాలుగో రోజైన అక్టోబర్ 6న కూష్మాండ అవతారం, ఐదో రోజు స్కందమాత, ఆరో రోజు కాత్యాయని అవతారం, ఏడో రోజు కాళరాత్రి అలంకారం, ఎనిమిదో రోజు మహా గౌరీ, తొమ్మిదో రోజు సిద్ధ ధాత్రి అలంకారం భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ తొమ్మిది రోజులూ ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు ఒక్కో నైవేద్యాన్ని సమర్పిస్తారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవానలు పురస్కరించుకుని పలు ఆర్జిత సేవలు రద్దు చేశారు. భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.



## గురుకులంలో బతుకమ్మ సంబరాలు



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 30( నినాదం న్యూస్)**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకులంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాల మహిళా ఉపాధ్యాయినిలు వివిధ రకాల రంగుల పూలతో బతుకమ్మను పేర్చి, బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యం చేశారు. అనంతరం ప్రిన్సిపల్ ఫణి కుమార్ తో పాటు ఉపాధ్యాయులు, వివిధ తరగతుల విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయినిలు బతుకమ్మ నృత్యాలలో పాల్గొన్నారు. మంగళవారం నుండి పాఠశాల కళాశాలకు దసరా సెలవుల సందర్భం గా చివరి పనిదినం కావడంతో విద్యాసంస్థలో అందరూ కలిసి జరుపుకున్న ఈ పండుగ సందర్భంగా, బతుకమ్మ పాటలు, విద్యార్థుల కేరింతలతో కౌడిపల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి కౌడిపల్లి గ్రామానికి చెందిన పలువురు పెద్దలు రావటం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫణి కుమార్ వైస్ ప్రిన్సిపల్ నరసింహ జూనియర్ వైస్ ప్రిన్సిపల్ భవాని తోపాటు కళాశాల పాఠశాల మహిళ ఉపాధ్యాయినిలు, ఇతర ఉపాధ్యాయ అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు విస్తరాకులు వాడకుండా చర్యలు తీసుకోవాలి

**- ప్రజావాణిలో సామాజిక సేవా కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ ఫిర్యాదు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
హెూటల్స్, ఫంక్షన్ హాల్స్, దేవస్థానాలు, రైతు బజార్ల వద్ద వినియోగదారులకు నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు విస్తరాకులు వినియోగించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ సోమవారం ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రేటర్ పరిధిలోని అన్ని సర్కిల్లలో దేవస్థానాలు మొదలుకొని హెూటల్స్‌లో కూడా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ విస్తరాకులు నివారించాలని ఎన్నోసార్లు వినతిపత్రాలు అందజేసిన డిప్యూటీ కమిషనర్లు ఇటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ స్థాయిలో తమరు సంబంధిత అధికారులను ఆదేశించి నోటీసులు జారీ చేస్తే ఫలితం ఉంటుందని వినతిపత్రంలో కోరారు. లేనిచో వచ్చే నెల అక్టోబర్ చివరి వారంలో ఏదైనా దేవస్థానం వద్ద గాని ఫంక్షన్ హాల్ వద్ద గాని నిరసన దీక్ష చేపడతామని వినతి పత్రంలో వివరించారు. ఈ కార్యక్రమంలో పందిరి యాదగిరి, ఆంజనేయులు, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ లు పాల్గొని డిప్యూటీ కమిషనర్లకు, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు వినతి పత్రాలు అందజేశారు.

## పౌష్టికాహార భోజనమే ఆరోగ్యానికి మేలు



**కొడంగల్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్ )**
బొంరాస్ పేట్ మండలంలోని ఏర్పుమళ్ళ గ్రామంలో సోమవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హాజరైన సూపర్ వైజర్ మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ వివిధ రకాల కూరగాయలు, ఆకుకూలు అందంగా పేర్చి,ఒక్కో కూరగాయ ఉపయోగం గురించి వివరించారు. ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు, కిషోరబాలికలు, చిన్నారులు రోజువారిగా తినే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు అధికంగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు, ఆకుకూరలు, కూరగాయలు శరీరానికి కావలసిన పోషకాలు అందిస్తాయనీ, రోగనిరోధక శక్తి పెరుగుతుందనీ, తద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునీ తెలిపారు. ఈకార్యక్రమంలో పల్లెదవాఖానా వైద్యాధికారి అక్షయ్, ఉపాధ్యాయులు నీలకంఠం, అంగన్వాడీ టీచర్లు సుజాత, గౌసియా బేగం, అర్చన, పద్మ, పద్మమ్మ, బాలమణి, యశోద, స్వరూప, చంద్రకళ,జగదీశ్వరీ, సుగుణ, చాంది బాయి, నీలా, జయమ్మ, కళావతి, కవిత, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల్ సేవలు చిరస్మరణీయం

**- మిత్రుల బ్లడ్ క్యాంపు నిర్వహణ**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లా పబ్లిక్ వాయిస్ ఫోరం ఆధ్వర్యంలో వికారాబాద్ అంబేద్కర్ భవనంలో వేణుగోపాల్ మొదటి వర్ధంతి సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పడిగళ్ల అశోక్ మాట్లాడుతూ పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ గత సంవత్సరం ప్రమాదకరంగా మరణించడంతో వారి సంవత్సరీకం సందర్భంగా పబ్లిక్ వాయిస్ ఫోరం ఆధ్వర్యంలో ఆయన ప్రథమ వర్ధంతికి గుర్తింపుగా బ్లడ్ డొనేషన్ క్యాంపు వికారాబాద్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేయడం జరిగింది. వేణు గత 15 సంవత్సరాలుగా బ్లడ్ బ్యాంకు ఇంచార్జ్‌గా పని చేస్తూ అటు ఉద్యోగం ఇటు కుటుంబ పోషణ మరోవైపు సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ ఉండేవారని, ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని కోరుకుంటూ ప్రజల ప్రాణాలు కాపాడడానికి ఎంతో ముఖ్యమైన రక్తం ఆయన వర్ధంతి సందర్భంగా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు శేఖర్, పట్టణ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, సలహాదారులు నర్సింలు రాజు కమిటీ సభ్యులు సుధాకర్ చంద్రశేఖర్ తేజ నర్సింలు ప్రవీణ్ ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులపై ప్రతివారం సమీక్ష

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 30( నినాదం న్యూస్)**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కార స్వభావంపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ప్రజల పట్ల జవాబుదారీగా ఉండాలని అన్నారు. ప్రజావాణి, ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మండల పర్యటనలో గుర్తించిన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లని సూచించారు. మన పరిధిలో పరిష్కరించడానికి అవకాశం ఉన్న దరఖాస్తులు పరిష్కారానికి కాల యాపన చేయొద్దని పేర్కొన్నారు. జిల్లా నలుమూల నుండి భూ సమస్యలు 25, పెన్షన్స్ -04, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 19, ఇతర సమస్యలు-39, దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఏపిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగి చేసిన సేవలే శాశ్వతం

**హెచ్ఎం మహేందర్ రెడ్డి పదవీ విరమణ సభలో వక్తలు**



**మాదాపూర్ సెప్టెంబర్ 30 (నినాదం) ప్రతినిధి**
ఉద్యోగి చేసిన సేవలే శాశ్వతం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని సర్వీసులో ఉన్నంతకాలం విద్యార్థులకు అందించిన సేవలు శాశ్వతంగా గుర్తు ఉండేలా చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహేందర్ రెడ్డిని సాయిబాబా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, రామస్వామి యాదవ్, దూబే రవీంద్ర ప్రసాద్, మాజీ ఎంఈఓ వెంకటయ్య, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు శివ కుమార్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాల్గొన్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా**

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం) ప్రతినిధి**
గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి పదవీ విరమణ సభ సందర్భంగా ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొని మహేందర్ రెడ్డిని షాలువాతో సత్కరించిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రస్తుత ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, రామస్వామి యాదవ్, దూబే రవీంద్ర ప్రసాద్, మాజీ ఎంఈఓ వెంకటయ్య రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు శివ కుమార్ పాల్గొన్నారు.

# బాధ్యతాయుత ఉద్యోగంతో సంతృప్తి

- **జిల్లా ఆడిట్ అధికారి వీరభద్రరావు పదవీ విరమణ సభలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్:**
ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని కలుగజేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశం హాలులో ఉద్యోగ పదవీ విరమణ పొందిన జిల్లా ఆడిట్ అధికారి వి. వీర భద్రరావుకు జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పదవి విరమణ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు అధికారుల మన్ననలు పొందడమే కాకుండా వ్యక్తిగత సంతృప్తిని కలగజేస్తుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, స్వచ్ఛ ధనం, పచ్చ ధనం కార్యక్రమం గాని, మండల ప్రత్యేక అధికారిగా తన వంతు బాధ్యతలు పూర్తి స్థాయి లో నిర్వహించారని అభినందనలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఎన్నో సంవత్సరాలుగా సహ ఉద్యోగులతో పనిచేసి 34 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించారని అన్నారు. అదేవిధంగా తన జీవితంలో కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు అదనపు కలెక్టర్‌లు, పలువురు జిల్లా అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగితో తమకున్న ఉన్న అనుభూతిని పంచుకున్నారు. పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి మల్లేశం, డిపిఆర్ఓ చెన్నమ్మ వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# గర్భిణుల ఆరోగ్యంపై అప్రమత్తం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్:**
నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డిఎంహెచ్ ఓ డాక్టర్ పల్వాన్ కుమార్ ఏప్రిల్ నుండి జిల్లాలో జరిగిన 5 మాతృ మరణాల గురించి ఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ పవిత్ర, డిప్యూటీ డిఎంహెచ్వోలు,సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మాతృ మరణాలు అందుకు గల కారణాలను కేసువారిగా సంబంధిత వైద్యాధికారులను సమీక్షించారు. సిబ్బంది సేవ లోపం వల్ల గాని, అజాగ్రత్త వల్ల గాని గర్భవతులకు లేదా బాలింతలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని, ప్రమాదకర లక్షణాలున్న గర్భవతులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగు చికిత్సలు అందించడం వలన సాధారణ ప్రసవం జరిగే విధంగా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. అధిక ప్రమాదకర లక్షణాలున్న గర్భవతులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా ప్రసవం కూడా ఉన్నతశ్రేణి ఆసుపత్రిలో జరిగే విధంగా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతి ఒక్క గర్భవతి, బాలింత, పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యానికి భరోసానిచ్చేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర యాదవ్, శ్రీనివాసులు డెమో పిహెచ్‌సి వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగలను గుండెల్లో పెట్టుకుంటాం

**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్ )**
మాదిగ ,మాదిగ ఉప కులాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, వారిని తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు వెల్లడించారు. పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకుడు అల్లారం రత్నయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మాదిగ, మాదిగ ఉపకులాగా ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మాదిగ రిజర్వేషన్ల కోసం మాదిగలు పోరాడుతున్నారని, ఇటీవల సుప్రీంకోర్టు మాదిగ రిజర్వేషన్లు ఆయా రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించిందని, దీన్ని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. మాదిగల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన వెల్లడించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లారం రత్నయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు తమకు అండగా ఉంటే తాము వారి వెంట ఎల్లవేళలా ఉంటామని వెల్లడించారు. మాదిగ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయడానికి మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తమ వంతు కృషి చేయాల్సిందిగా ఆయన కోరారు.

**అల్లారంకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలి**
ఎల్లవేళలా కుల మతాలకతీతంగా దళిత వర్గాలను అక్కున చేర్చుకొని సేవలందిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు అల్లారం రత్నయ్యకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని, సమావేశానికి హాజరైన దళిత నాయకులు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు విజ్ఞాపన పత్రం అందజేశారు. పాపన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ అయిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ, కుల మతాలకతీతంగా బీదల పెన్నిధిగా పేరుగాంచిన రత్నయ్య కు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇచ్చి ఆయనకు సరియైన న్యాయం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్ర



మంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి త్యార్ల రమేష్, దళిత సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రేరణ పౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుడికి ఆర్థికసాయం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం రాజీవ్ గృహకల్ప 34వ బ్లాక్లో నివాసం ఉంటున్న ఎం శ్రీకాంత్ అనే దివ్యాంగుడికి సోమవారం నాడు ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహృదయా ఫౌండేషన్ (యుఎస్ఏ) సహకారంతో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రేరణ ఫౌండర్ శరత్ సుదర్శి మాట్లాడుతూ ప్రేరణ ఫౌండేషన్ పేద విద్యార్థులు, మహిళలు, వికలాంగులకు చేయూత నిచ్చేందుకు నిత్యం కృషి చేస్తుందని అన్నారు. శ్రీకాంత్ కు ఆర్థిక సహకారం అందించిన సహృదయ ఫౌండేషన్ ఫౌండర్ బిందు తాడివాకా (యుఎస్ఏ)కు ధన్యవాదాలు తెలియజే శారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో సీఐటీ యూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పసుల అంజయ్య పాల్గొన్నారు.






## ఉమ్మడి మెదక్ జిల్లా నామినేటెడ్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

**- ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా సత్ఫలితాలనిచ్చిన కొండా సురేఖ కృషి**

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్ )**
ఉమ్మడి మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ దిశగా జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రయత్నాలు ఫలించాయి. మెదక్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయమై సోమవారం నాడు మంత్రి సురేఖ మంత్రి దామోదర రాజనరసింహతో కలిసి సీఎం రేవంత్ రెడ్డితో గంటకు పైగా చర్చలు జరిపారు. పలు సమీకరణాలపై సుదీర్ఘ చర్చ అనంతరం సీఎం రేవంత్ నామినేటెడ్ పోస్టుల భర్తీపై స్పష్టతనిచ్చి, దసరా లోపు నామినేటెడ్ పోస్టులను భర్తీ పూర్తి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సురేఖకు తెలిపిన్నట్లు సమాచారం.

## ప్రత్యేక చొరవతో ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతీజైన్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్:**
జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. ప్రజావాణి సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సుధీర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటివరకు ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల ప్రజల నుండి (131) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అందులో రెవిన్యూ శాఖ జిల్లా విద్యాశాఖ, మున్సిపాలిటీ, ఎంప్లాయిమెంట్, అగ్రికల్చర్, పంచాయతీరాజ్, లీడ్ బ్యాంకు, ఏడి లాండ్ అండ్ సర్వే, నుండి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసు చంద్ర, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బందులను తీరుస్తున్న కాంగ్రెస్ నాయకులు



**కొల్చారం సెప్టెంబర్ 30( నినాదం న్యూస్ )**
మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి ఎక్స్ రోడ్‌లో రోడ్డు వర్షపు నీటితో నిండి పోవడంతో ప్రయాణికులకు ఇబ్బంది గురి కావడంతో, సోమవారం నాడు నర్సాపూర్ డిఈ నాగరాజ్‌కు నర్సాపూర్ నియోజకవర్గ టిపిసిసి అధ్యక్షుడు ఆవుల రాజిరెడ్డి సమాచారం ఇచ్చారు. ఈ మేరకు డిఈ నాగరాజు రోడ్డును పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా తగిన చర్యలు చేస్తామన్నారు. కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు మాజీ సర్పంచ్ (గజినీ) వెంకట గౌడ్, సీనియర్ నాయకులు పట్లోరి అనిల్ కుమార్ సహకారంతో పోతంశెట్టిపల్లి నుండి చిన్నగంపూర్ వెళ్లే అప్రోచ్ రోడ్ పైన నిల్చున్న నీళ్లను జెసిబి తొలగించారు.



## అతివేగమే యమపాశమై..



**కొడంగల్ సెప్టెంబర్ 30 నినాదం న్యూస్:**
ఫార్డ్ ఫిగో కారులో అతివేగంగా ప్రయాణించడంతో ప్రాణం కోల్పోయిన ఘటన బొంరాస్ పేట్ మండలంలో చోటుచేసుకుంది. జిజె14,ఏకె5424 నంబర్ గల కారు సోమవారం మధ్యాహ్నం సమయం 12.30నిమిషాలు సమయంలో హైదరాబాద్ నుండి మలే?డ్ వెళ్తున్న క్రమంలో బొంరాస్ పేట్ చెరువు దగ్గర అకస్మాత్తుగా వాహనం యొక్క కారు పగిలిపోయింది. కారు అతివేగంతో ప్రయాణించడంవల్ల ఎదురుగా వస్తున్న కెఎ 32సి7091నంబర్ గల లారీని ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి విశ్వనాథ్ వెంకట రమణయ్య(49)మలే?డ్ వాసి తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. కారును నడుపుతున్న రవి కుమార్(30),వెనకాల కూర్చున్న రవి చంద్రన్ లకుతీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు వివరాలు తెలుసుకున్నారు. మృతుని సంబంధీకులు విశ్వనాథ్ భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవూఫ్ తెలిపారు.

## ఆర్టీసీ బస్సు దిగబోయి వృద్ధురాలికి తీవ్ర గాయాలు



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్**
ఆర్టీసీ బస్సు దిగబోయి వృద్ధురాలికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నడిమిగూడెం గ్రామానికి చెందిన వృద్ధురాలు పాయం లక్ష్మి సోమవారం తన స్వగ్రామం దగ్గర ఆర్టీసీ బస్సు ఎక్కి కూతురు ఇంటికి వెళ్తున్న క్రమంలో చలగట్టు పాతూరు దగ్గర ఆమె బస్సు ఆపగా కొంచెం డ్రైవర్ ముందుకొచ్చి బస్సు స్లో చేస్తుండగా బస్సు దిగుతుండగా డ్రైవర్ సడన్ బ్రేక్ వేశారు. ఆమె బస్సు పట్టు తప్పి కింద పడిపోవడంతో తలకు, చేతికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స అందించారు.

## అంకిత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి**



**కొడంగల్ నినాదం**
అంకిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బొంరాస్ పేట్ మండలంలోని చౌదర్ పల్లి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అంకిత స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు. అనంతరం మండల విద్యాధికారి హరిలాల్ మాట్లాడుతూ అంకిత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా వ్యాప్తంగా పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు వెల కట్టలేనివన్నారు. మంచి ఆలోచన విధానంతో విద్యార్థులు పాఠశాలలు వచ్చే సమయంలో కాళ్లకు ఇసుక రాళ్లు కుచ్చుకోకు ఒడ చెప్పులు, పుస్తకాలు దాచుకోవడానికి బ్యాగులు, బండలపై కూర్చోకుండా మ్యాట్ లు అందించడం మంచి ఆలోచన విధానం అని అభినందించారు. ఇంత చక్కటి ఆలోచన విధానంతో సేవా చేస్తున్న సంస్థ భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, మాజీ మండల వైస్ ఎంపిపి నారాయణ రెడ్డి, గ్రామ కార్యదర్శి, పాఠశాల ప్రధాన ఉపాధ్యా యురాలు పరమేశ్వరి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు నర్సింలు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**కొల్చారం సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన కోల్చారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు నిరుడు రాములు (52) ఎనిమిది బర్రెలు ఉన్నవి. వాటి పాలు అమ్ముకొని కుటుంబం పోసిస్తూ ఉండేవాడు. సోమవవారం ఉదయం 6 గంటలకు తన ఇంటి పక్కన గల బర్రెల కొట్టంలోకి పాలు పిండానికి కొట్టంలోకి వెళ్లగా కొట్టంలో బల్బు రాక పోవడంతో బల్బు సరి చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కరెంట్ వైరు తగిలి రాములు మేడకు, ఎడమ చేయి బొటన వేలుకి చూపుడు వేలుకి కరెంట్ షాక్ తగిలింది. దీంతో రాములు అక్కడిక్కడే మరణించాడు. భార్య ఫిర్యాదు మేరకు కూల్చారం యస్ మహ్మద్ గౌస్ కేసు నమోదు విచారణ చేస్తున్నాడు.

## ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలి

**- టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్**



**శంషాబాద్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ సమాజంలో సమూల మార్పులు తీసుకువచ్చే శక్తి విద్యార్థులో ఉంటుందని అన్నారు. ప్రజలు యువత సామాజిక స్పృహను అలవార్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రజలంతా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లు లేకుంటే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యం మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాలలో మొక్కలు నాటాలని సూచించారు. టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు ప్రవీణ్, సుధాకర్, శంషాబాద్ మండల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బౌరంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**- ఆదాయ -వ్యయాలు, లాభనష్టాలు, ఆస్తి-అప్పులపై సమీక్ష**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము సర్వసభ్య సమావేశమును మిద్దెల బాల్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-2024 సంపు పరిపాలన నివేదికను,ఆదాయ వ్యయములు,లాభ నష్టములు,ఆస్తి అప్పులను చర్చించి ఆమోదించారు. అందులో భాగంగా బౌరంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నికరలాభము 49.88లక్షలు ఆర్జించినట్లు ధ్రువీకరించారు.సంఘు అధ్యక్షులు మిద్దెల బాల్ రెడ్డి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. రుణమాఫీ గురించి బ్యాంకువారితో, వ్యవసాయ శాఖ అధికారులతో సంప్రదించుచున్నామని తెలిపారు. సంఘ కార్యదర్శి సయ్యద్ అసదుల్ల, సంఘ పరిపాలన నివేదికను, సంఘ కార్యకలాపముల వివరాలను సభ్యులకు చదివి వినిపించారు. సంఘ ఉపాధ్యక్షులు ఏ వెంకటేశ్, సంఘ డైరెక్టర్లు ఎస్ భీంరెడ్డి, డప్పు కిష్టయ్య, సిహెచ్ మహిపాల్ రెడ్డి, వి. సత్యనారాయణ రెడ్డి, డి ఇంద్రసేనా రెడ్డి, ఈదులకంటి యాదయ్య, ఆరకలి జీతయ్య, కే. మోహన్ నాయక్, పి. శ్రీనివాస్ యాదవ్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభం







**మణుగూరు సెప్టెంబర్ 30(నినాదం న్యూస్) :**
కరకగూడెం మండలంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం నాడు విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలో పలు అభివృద్ధి పనులు సిసి రోడ్లను శంకుస్థాపన చేశారు. అలాగే మండల పరిధిలో వట్టెం వారి గుంపులో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం చిరు మల్ల గ్రామం లో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆకస్మికం గా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యల ను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాల అందిస్తున్నది లేనిది విద్యార్థుల సమక్షంలో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందించకపోతే చట్ట ప్రకారం వార్డెన్లు ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక్కడ విద్యను అభ్యసించే విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు దేనిని ఆయన అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆ సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల పరిధిలో వట్టం వారి గుంపు లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టిక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగనవాడి కేంద్ర తరపున పౌష్టిక ఆహారాన్ని మందులను సరఫరా చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రం తరపున గర్భిణీ స్త్రీలకు వార యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని, గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్ని శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో మౌలిక సదుపాయాలైన విద్య వైద్యంని మంచి నీరు విద్యుత్ లాంటి సమస్యలపై, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మారుమూల గ్రామాల్లో నిరంతరం విద్యుత్ మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందించాలని అధికారులకు సూచించారు. అలాగే మారుమూల ప్రాంతాల్లో నివసించే నిరుపేద గిరిజనులు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వైద్య ఆరోగ్య శాఖ అన్ని చర్యలు చేపట్టి వ్యాధిగ్రస్తులు ఉంటే వారికి క్రమం తప్పకుండా మందులను పంపిణీ చేయాలని ఆయన సూచించారు. మండలంలో ఇప్పటికే పెండింగ్లో ఉన్న సిసి రోడ్లన్నీ పూర్తి చేయడం జరిగిందని, ఇంకా ఏమైనా మిగిలి ఉంటే సంబంధిత పంచాయతీరాజ్ శాఖ సర్వే నిర్వహించి రిపోర్టులు అందించాలని ఆయన సూచించారు. అన్ని శాఖల అధికారులు మారుమూల మండలం గా పేరు ఉన్న కరకగూడెం మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. విధులకు గైర్హాజరయ్యే ప్రభుత్వ సిబ్బంది ఎవరైనా ఏ శాఖ అయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ప్రజలకు వైద్యారోగ్య శాఖ విద్యుత్తి శాఖ మంచినీరు సరఫరా చేసే పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. వాతావరణం మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు అంటువ్యాధులు సీజనల్ వ్యాధులు ఉపక్రమించే ప్రమాదం ఉందని, ఈ పరిస్థితిని వైద్య ఆరోగ్య శాఖ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించుకుని తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

**సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చలో లేబర్ కార్యాలయం ముట్టడి**




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
కార్మికులకు 8 గంటలను అమలు చేసి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ పిఎఫ్, బోనస్ సౌకర్యం కల్పించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం చలో లేబర్ ఆఫీస్ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద నుండి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో కాంట్రాక్టు కార్మికుల పేరుతో ఎలాంటి కార్మిక చట్టాలు అమలు చేయకుండా 12 గంటల నుంచి 16 గంటల వరకు పని దోపిడి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈఎస్ఐ, పిఎఫ్ బోనస్ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదని, ఎవరైనా కార్మికులు పని గంటల గురించి మాట్లాడితే అదే రోజు కార్మికుల్ని ఉద్యోగంలో నుంచి తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరాలు పనిచేసినా పర్మినెంట్ అనే పదాన్నే యాజమాన్యాలు మరిచిపోయారని విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగితే యాజమాన్యాల దయాదాక్షిన్యాలపై ఆధారపడవలసి వస్తుందని, వైద్యం ఖర్చులు కూడా సరిగా ఇవ్వడం లేదని వాపోయారు. యజమానుల లాభాలే తప్ప కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ప్రధానంగా ఫార్మా కంపెనీలలో సీనియర్ కార్మికులను ఏదో ఒక సాకుతో తొలగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ఉద్యోగాలకు రక్షణ లేకుండా పోయిందని 2014 బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాని, అంబానీ వంటి పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మిక చట్టాల్లో మార్పు చేసి 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కనీస వేతనానికి గ్యారెంటీ లేకుండా చేశారని ప్రభుత్వ విధానాన్ని ఎండగట్టారు. ఎనిమిది గంటల కు బదులు 12 గంటల పనిని ప్రవేశపెట్టి యజమానులకు అనుకూలంగా కార్మికుల హక్కులను కాలరాస్తూన్న బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు అంజయ్య, కే .శ్రీను మల్లారెడ్డి, బాషా, తాయన్న, ఆంజనేయులు, కరుణాకర్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో దారుణ హత్య



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 30 (నినాదం) ప్రతినిధి**
మహిళ దారుణ హత్య ఘటన మియాపూర్ సిబిఆర్ ఎస్టేట్‌లో సోమవారం చోటుచేసుకుంది. స్పందన (29) మియాపూర్ సిబిఆర్ ఎస్టేట్‌లో ప్లాట్ నెంబర్ 110లో నివసిస్తోంది. సోమవారం నాడు తాళం వేసి వున్న ఇంటిలో ఉదయం 10 నుండి 11 గంటల మధ్య దూరి హత్య చేసినట్టు చెపుతున్న కుటుంబికులు తెలిపారు. కొద్దీ రోజులుగా భార్య భర్తల మధ్య గొడవలు, ప్రస్తుతంలో కోర్టులో విడాకుల కేసు ఉందని మియాపూర్ ఇన్స్పెక్టర్ తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు దర్యాప్తు చేస్తున్నామని మియాపూర్ పోలీసులు వెల్లడించారు.

# జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కేటాయింపులో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల గ్రామీణ విలేకరుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ స్పందించి విధాన పరమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో సంబంధిత శాఖ మంత్రి రాష్ట్రంలోని యూనియన్ నేతలతో సంప్రదింపులు జరిపి ఒక రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుని ముందుకు సాగితే బాగుంటుందని, అ దిశగా చర్యలు మొదలుపెట్టాలని కోరారు. ఇళ్ల స్థలాల విషయంలో స్వప్రయోజనాల కోసం కొందరు గందరగోళాన్ని సృష్టించి జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారని, ప్రభుత్వమే దీని విషయంలో స్పష్టత ఇచ్చినట్లయితే బాగుంటుందని విషయాన్ని సూచించారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై పలుచోట్ల దాడులు జరుగుతున్నాయని వాటిని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని అటాక్స్ కమిటీలను పునరుద్ధరిం చాలని కోరారు. కుత్బుల్లాపూర్ నియో జకవర్గ జర్నలిస్టులకు దుండిగల్ లోనే ఇళ్ల స్థలాలను కేటాయించే దిశగా ప్రభుత్వంపై తెలం గాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఒత్తిడి తీసుకొస్తుందని ఈ సందర్భంగా ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ నిధులతో సూరారంలోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి జర్నలిస్టులకు అందుబాటులో తీసుకువస్తామని ప్రకటించారు. కుత్బుల్లాపూర్ నియోజక టీయూడ బ్ల్యూజే అధ్యక్షుడు సుధీర్ మంకాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా నాయకులు కొలిపాక వెంకట్, సుగ్రీవుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివాజీ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్, నర్సింలు, పత్తి మాధవ్, శ్రీగిరి శ్రీనివాస్, ఎర్రోళ్ల బాబు, సురేష్ గౌడ్, శోభన్, కళ్యాణ్, బాన్స్వాడ వెంకటేష్, జుట్టు సాయి, అనంత రావు, క్రిష్ణ పంతులు, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, గణేష్ రెడ్డి, ఉదయ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.




# సత్ జ్ఞాన్ హైస్కూల్‌లో అలరించిన అవధానం




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
భావి తరాలకు సాహితీ పరిమళాలు అందించే లక్ష్యంతో పాటు రేపటి భావిభారత పౌరులైన విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత ప్రాముఖ్యత తెలియజేయడం కోసం భగవద్గీత అవధానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కార్యక్రమ నిర్వాహకులు 'నా' ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ పేర్కొన్నారు. గోగులపాటి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో సత్ జ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం సహకారంతో సోమవారం కుత్బుల్లాపూర్‌లోని సత్ జ్ఞాన్ హైస్కూల్‌లో యువ అవధాని, ప్రవచన కర్త యెర్రంశెట్టి ఉమా మహేశ్వరరావుచే భగవద్గీత అవధానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా బాధ్యతలు నిర్వహించిన నిర్వాహకులు గోగులపాటి కృష్ణ మోహన్ మాట్లాడుతూ భావి తరాలకు సాహిత్యంలోని మాధుర్యం, భగవద్గీత ప్రాముఖ్యత తెలియజేసేందుకు తమ సంస్థ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఇందులో భాగంగానే భగవద్గీత అవధానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం ఇరువై రెండు సంవత్సరాల ప్రాయంలోనే యువ అవధానిగా, ప్రవచనకర్తగా రాణిస్తున్న ఉమామహేశ్వరరావు భవిష్యత్తులో శతావధానిగా ఎదగాలని ఆకాంక్షించారు. సత్ జ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం కార్యక్రమానికి అధ్యక్షత వహించి అవధానిని ఉద్దేశించి ప్రసంగించారు. అతి చిన్న వయసులోనే అద్భుత ప్రతిభను కనబరిచిన అవధాని భవిష్యత్తులో అత్యంత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అందరూ అవధారణ మార్గదర్శకంగా తీసుకొని ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలి అని కోరారు. పాఠశాల పిల్లలనే పృచ్ఛకులుగా (ప్రశ్నలు అడిగే వారిగా) పెట్టి ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల విద్యార్థులలో భగవద్గీత పట్ల ఎంతగానో ఆసక్తి ఏర్పడిందని పాఠశాల కరస్పాండెంట్ చింతల మల్లేశం అన్నారు. ఇలాంటి చక్కటి కార్యక్రమం ఏర్పాటుకు తమ పాఠశాలను ఎంపిక చేయడం ఆనందకరమైన అంశమని ఆయన అన్నారు. అవధానంలో పాలు పంచుకున్న అవధానికి, విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ అవధాని యెర్రంశెట్టి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భగవద్గీతను ప్రతినిత్యం పఠించినట్లైతే తాము చదువుకు ఒటున్న విద్యలో కూడా మరింత రాణించగలుగుతారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి ఏకాగ్రతతో చదివితే జీవిత లక్ష్యాలు చేరుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ అవధానంలో సత్ జ్ఞాన్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు పృచ్ఛకులుగా పాల్గొన్నారు. శ్లోక దర్శనం - నికిత, భవ్య శ్రీ, సంఖ్యా దర్శనం - లావణ్య, నవచైతన్య, అంత్యాక్షరి - ప్రభాస్, సాయి గీత, అధ్యాయ వివరణ - యశస్విని, జలహాసిని, అఖండ పఠనం - జాహ్నవి, అఖిల, విలోమ పఠనం - శ్రీ గోదా, నందిని దూబే, అక్షర దర్శనం - హాసిని, గీతికలు పాల్గొని అవధానికి ప్రశ్నలు సంధించారు. కాగా అప్రస్తుత ప్రసంగంలో కవి విట్టుబాబు పాల్గొని అవధానిని పలు ఆసక్తికరమైన ప్రశ్నలు వేసి కార్యక్రమాన్ని రంజింపజేశారు. ప్రాశ్నికులు వేసిన ప్రశ్నలకు అవధాని సమయస్ఫూర్తితో భగవద్గీత శ్లోకాలు ఆలపిస్తూ సమాధానాలు ఇచ్చారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, "నా" ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావును, స్కూల్ కరస్పాండెంట్ చింతల మల్లేశం ను అభినందన పత్రాలతో, ప్రాశ్నికులను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు శరత్ ద్యుతి, అమృత, హరిణి, సంజనలు సభా పరిచయం చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎంపి ఈటెల చేతుల మీదుగా బిజెపి సభ్యత్వం పొందిన శంకర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ గాజులరామారం గ్రామ మాజీ సర్పంచ్ పగిడి శంకర్ రెడ్డి మహారాజ గార్డెన్‌లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి సమక్షంలో సోమవారం తీసుకున్నారు. ఈ సందర్భంగా పి శంకర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నమోదు పత్రాన్ని పార్టీ ముఖ్య నేతలైన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, బిజెపి నాయకులు శేఖర్ యాదవ్ డివిజన్ బిజెపి నాయకుల సమక్షంలో పార్టీ అభ్యర్థిత్వాన్ని పొందారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్**
ముందస్తుగా దసరా పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని అనంతోగు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు పూలను సేకరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరు కలిసి ఒకేసి, పువ్వేసి చందమామ అంటూ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడి రామకృష్ణ, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## హిందీ భాషకు ప్రముఖ్యతనిద్దాం

**- సీఆర్పీఎఫ్ డీఐజీపీ అనిల్ మింజ్**
**- సీఆర్‌పిఎఫ్ క్యాంపస్‌లో హిందీ దివాస్ కార్యక్రమం**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 30:నినాదం న్యూస్,**
మనమందరం... మనమెక్కడ అనే నినాదంతో హిందీభాషకు ప్రముఖ్యతనిచ్చి లక్ష్యాన్ని నెరవేర్చు దామని సీఆర్‌పిఎఫ్ డీఐజీపీ అనిల్ మింజ్ సీఆర్ పిఎఫ్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. హిందీ దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ కార్పొరేషన్ సీఆర్‌పిఎఫ్ క్యాంపస్‌లో ఉద్యోగులకు హిందీ దివాస్‌పై పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐజీపీ అనిల్ మింజ్ హాజరై మాట్లాడుతూ హిందీభాషకు రాజ్యాంగం ఇచ్చిన గౌరవాన్ని గుర్తు చేస్తూ... ఉద్యోగులంతా హిందీలోనే ఉత్తరప్రత్యుత్తరాలు రాయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతియేటా హిందీ దివాస్ కార్యక్రమాన్ని నిర్విహిస్తున్నామని తెలిపారు. గతంలో సీఆర్‌పిఎఫ్ క్యాంపస్‌కు హిందీభాషపై అవార్డులు లభించాయని పేర్కొన్నారు. హిందీ వర్క్ షాప్, వ్యాపారపోటీ, టైపింగ్, నాటింగ్, డ్రాఫ్టింగ్ వంటి పోటీలు జవాన్లకు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీ ఆర్ పి ఎఫ్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచండి

**- బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే**



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో వేగం పెంచాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా, 1.ఇంజనీరింగ్ 21, 2.హెల్త్, సానిటేషన్ 10, 3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 04, 4.టౌన్ ప్లానింగ్ 40,5.ఎలక్ట్రికల్ 01, మొత్తం 76.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లు ప్రవీణ్, చంద్ర, రాజయ్య, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేశ్, బయలజిస్ట్ మాధవరెడ్డి, హెచ్ ఓ రమేష్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం,టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జి సి పి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి, ప్రసన్న రాణి, టి ఓ బిర్రు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డకు ఉన్నత ఉద్యోగం

**-నాలుగు ఉద్యోగులకు సెలెక్ట్ అయిన రాజశేఖర్ రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంతాల వనమల-జయపాల్ రెడ్డి దంపతులకు చెందిన కాంతాల. రాజశేఖర్ రెడ్డి ఏకంగా నాలుగు ఉద్యోగాలకు సెలెక్ట్ అయి చివరకు ఐబి శాఖలో ఏఈఈ గా సోమవారం విధుల్లో చేరాడు. ఏ.ఈ.ఈ సాధించిన రాజశేఖర్ రెడ్డి చిన్నతనం నుండి చదువులో చురుకుగా ఉంటూ ఎంతో కష్టపడి చదువుకున్నాడు.మండలంలోని చెల్పూర్ గ్రామంలో హైస్కూల్ విద్య అభ్యసించి పై చదువుల కోసం హనుమకొండ ఇంటర్ చదివి,గూడెప్పాడు లోని విట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజనీరింగ్ చదువు పూర్తి చేశాడు.అనంతరం రైల్వే శాఖలో గ్రూప్-డి లో ఉద్యోగం సాధించి అందులో పని చేస్తూ ఉన్నత ఉద్యోగాల కోసం నాలుగు సంవత్సరాలుగా కష్టపడి పోటీ పరీక్షలు రాయగా పాలిటెక్నిక్ లెక్చరర్,గ్రూప్ -4,ఏ ఈఈ ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యాడు. ఈ క్రమంలో రాజశేఖర్ రెడ్డి ఐబి శాఖలో ఏఈఈ గా సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి ఏఈఈ గా చిట్యాల ఐబీ డీఈ అమ్రపాలి ఆధ్వర్యంలో విధుల్లో చేరాడు.ఎట్టకేలకు ఉన్నతమైన ఉద్యోగంలో రాజశేఖర్ రెడ్డి విధుల చేరడంతో గ్రామస్తులు ఆయన కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి,అక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయు రాలుగా,అన్న మెడికల్ డిపార్ట్మెంట్ లో రిప్రజెంట్ ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నట్లు ఏ.ఈ.ఈ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## సంపూర్ణ ఆహారంతోనే ఆరోగ్య సంరక్షణ




**మంగపేట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** ఆహారంతోనే ఆరోగ్య సంరక్షణ అని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున అన్నారు. సోమవారం ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లూరులోని అంగన్వాడీ కేంద్రంలో పోషక లోపాలు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యమున మాట్లాడుతూ పోషక లోపాలు రాకుండా ఉండటానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు ప్రభుత్వం అందించే ఆహారాన్ని సకాలంలో అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఆరోగ్య సంరక్షణ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ శైలజ ఏఎన్ఎం సీతమ్మ, స్థానిక ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావులతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తుల్లో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం.51 వినతులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలయ్యేది ఎప్పుడు?

**చౌటుప్పల్, సెప్టెంబరు 30(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు గ్యారెంటీలు అమలు కావడం లేదని సీపీఎం మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్ అన్నారు. సోమవారం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీల మీద ఎలాంటి దృష్టి పెట్టడం లేదని అన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆశ మిగిలించారు తప్ప గ్యారెంటీలు అమలయ్యే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి హైడ్రా మీదున్న దృష్టి ప్రజల మీద లేదన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం గ్యారెంటీలు అమలు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**• భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయపు హాలు లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు ఎండార్స్మెంట్ చేసిన, దరఖాస్తులు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే వేదికగా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని, పతి ఒక్క దరఖాస్తుపై త్వరితగతిన స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజలు సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. మొత్తం 57 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రతిశాఖలో ప్రజావాణి దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి జాప్యం లేకుండా ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రానున్న ప్రజావాణిలో దరఖాస్తులు పరిష్కార నివేదికలతో హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.మహాముత్తారం గ్రామానికి చెందిన రామటెంకి శివరామక్రిష్ణ 19 మంది రైతులు పోలారం గ్రామ రెవెన్యూ శివారులో దాదాపు 50 ఎకరాల వ్యవసాయ భూములు కలవని, ఇట్టి భూములను గత 40 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం గడుపుచున్నామని, ఇట్టి భూములకు పట్టాదారు పాసుబుక్కులు కూడా కలిగి ఉన్నామని, ఇట్టి భూములలో మేము పామాయిల్ పంట సాగుచేసేందుకు నీటి వసతి లేనందున బోరు బావులు అవసరమున్నట్లు తెలుపుతూ ఆ భూములలో బోరు వేసుకోవాలనుకుంటే అటవీశాఖ అధికారులు బోర్లు వేసుకోకుండా ఆటంకం కలిగిస్తున్నారని, అట్టి వ్యవసాయ భూములలో బోరు బావులు వేసుకొనుటకు అటవీశాఖ ద్వారా అనుమతులు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ కాటారం సబ్ కలెక్టర్ కు ఫోన్ ద్వారా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన బోడిగా సైదయ్య 2023 సంవత్సరంలో తన తండ్రి మరణించారని సర్వే నంబర్ 280/73 లో ఉన్న వారసత్వ భూమిని తన పేరు మీద ఎక్కించాలని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం కలెక్టరేట్ ఈ సెక్షన్ పర్యవేక్షకులకు ఎండార్స్ చేశారు.గణపురం మండలం జంగుపల్లి గ్రామానికి చెందిన మంత్రి భాస్కర్ 2020-21 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తనకు రుణము మంజూరైనట్లు తెలిపారని ఇప్పటివరకు రుణం మంజూరు కాలేదని పలుమార్లు ఎస్సీ కార్పొరేషన్, బ్యాంక్ అధికారులకు దరఖాస్తు పెట్టుకున్నానని అయినప్పటికీ స్పందన లేదని రుణము మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి ఎండార్స్ చేశారు.మల్హర్ మండలం, తాడిచర్ల గ్రామానికి చెందిన అనుముల కొమరక్క ఏ ఎం ఆర్ కంపెనీ బాంబులు బ్లాస్టింగ్ చేయడం వల్ల తన ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నదని కావున తనకు దెబ్బతిన్న ఇంటికి 5 లక్షలు పరిహారం అందించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు కెటిపిపి సీఈ కి ఎండార్స్మెంట్ చేశారు. కాంతాల శ్రీనివాసరెడ్డి రెడ్డి అనే గుత్తేదారు ఎన్ హెచ్ ఎం నిధుల క్రింద ఆరోగ్య ఉప కేంద్రాలు నిర్మించానని, గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిధులు మంజూరు కాలేదని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని నిధులు మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తు పరిశీలించి న కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్యాధికారి కి ఎండార్స్మెంట్ చేశారు.2023-24 సంవత్సర కాలంలో విద్యా వాలెంటీర్లుగా విధులు నిర్వహించామని, గత సంవత్సరం వేతనం మంజూరు కాలేదని, అట్టి వేతనాలను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డీఈఓ కు ఎండార్స్మెంట్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

**• భూపాల్ పల్లి ఎస్ఐ సుధాకర్**




**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్, అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకను పురస్కరించుకొని కళాశాల మరియు పాఠశాలలో వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భూపాలపల్లి ఎస్సై సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక కొమురయ్య భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాలపల్లి ఎస్ ఐ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహనీయుల చరిత్రలను చదవాలని, మంచి సమాజం కోసం పాటుపడాలని విద్యార్థులను కోరారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా కంటే చదువుల్లో పోటీ పడి ఉన్నత స్థాయిలో వుండాలని కోరారు. విద్యార్థులు, యువకులు గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. అనంతరం వ్యాసరచన పోటీలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రైజ్ మనీతో పాటు బహుమతులను అందజేశారు. మంచి కార్యక్రమాలు నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోత్కు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, పోతుల పవన్,ఒద్దులసాకేత్ రెడ్డి, కొమ్మెర రమేష్ చారి, రాజుల శివ, గోలి లావణ్య, గడ్డం స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో మొదటి సారిగా పూజలు చేసిన ఎంపీ కావ్య



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** ఐనవోలు మండల కేంద్రంలోని ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు గా ఎన్నికైన సందర్భంగా మొట్టమొదటిసారిగా ఆలయానికి విచ్చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఆలయంలో ప్రవేశించగా ఆలయ పూజారులు ఎంపీ, ఎమ్మెల్యే, చైర్మన్ కి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు.అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యే, ఎంపీ, చైర్మన్ ఆశీర్వచనం చేసి స్వామి వారి చిత్రపటాన్ని అందజేసినారు. వరంగల్ ఎం పి గా మొదటి సారు అయినవోలు మండలానికి రావడం తో మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, ఎంపీ ని శాల్వల తో ఘనంగా సత్కరించినారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల, గ్రామ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**• సీపీఎం మండల కార్యదర్శి ఎండీ యాకూబ్**




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** పాలకుర్తి శాసన సభ్యురాలు తొర్రూరు మండలం కపూర్యతండకు రోడ్డు వేస్తామని ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ డిమాండ్ చేశారు. సోమవారం కపూర్య తండా సిపిఎం శాఖ ప్రథమ మహాసభ శాఖ సభ్యులు ధరావత్ రవి, ధరావత్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సిపిఎం పార్టీ జెండాను సీనియర్ సభ్యురాలు ధరావత్ భద్రమ్మ ఆవిష్కరించారు. ఈ ప్రథమ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎండీ యాకూబ్ మాట్లాడుతూ.. కొమ్మనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న కపూర్యతండా ప్రజలు రోడ్డు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటిగా కపూర్య తండాకు రోడ్డు మంజూరు చేస్తానని చెప్పి తొమ్మిది నెలలు దాటుతున్న నేటికి రోడ్డు మంజూరు చేయకుండా హామీని గాలికి వదిలేయడం సమంజసం కాదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి కపూర్యతండకు తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అనంతరం శాఖ నూతన కమిటీని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ధరావత్ యాకన్నను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, నాయకులు పున్నం సారయ్య, ధరావత్ లాలు, గుల్యా, బిచ్చ, ధరావత్ స్వామి, ధరావత్ సీతమ్మ, యాకమ్మ, కౌసల్య, కవిత, సుశీల, భూక్య వెంకన్న, సురేందర్, సోమ్లు, నరసింహ, వెంకటేష్, ప్రవీణ్, వెంకన్న, రవి, శ్రీను, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు చిత్త శుద్ధితో పరిష్కరించాలి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలపై పిర్యాదులు రావడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి పిర్యాదులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించేలా పని విధానం ఉండాలన్నారు. అలాగే చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ప్రజల పిర్యాదులను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి : ఎమ్మెల్యే సామెల్

**తుంగతుర్తి,సెప్టెంబర్ 30(నినాదం న్యూస్):** రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ అన్నారు.సోమవారం నాగారం మండల కేంద్రంలో ఆగ్రో ఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును ప్రారంభించి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఆయన అన్నారు.ఈ సీజన్ నుండి రైతులు పండించిన సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.జనవరి ఒకటో తారీకు నుండి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం అందజేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని అన్నారు.రైతులు వరి పత్తితో పాటు చిరు ధాన్యాల వైపు మొగ్గు చూపాలని సూచించారు.రైతు రుణమాఫీ కింద నాగారం మండల పరిధిలో 45 కోట్ల 69 లక్షల పై చిలుకు రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మి రైతులని మోసం చేయవద్దని కోరారు.నాఫెడ్ సంస్థల ద్వారా అందే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలని అన్నారు.తహసిల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీవో ధారా శ్రీనివాస్,ఏవో కృష్ణ కాంత్,ఏపిఎం శోభారాణి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుల బుచ్చిబాబు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బాలికల సంపూర్ణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

**- ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ములుగు జిల్లాల్లోని బాలికల సంపూర్ణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని జిల్లా అదనపుకలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని బాలసదనంలో డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్షన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన బాలసదినం ద్వారా బాలలకు అందుతున్నసేవలు, బాలల ఆరోగ్య స్థితిగతులు, బాలల సౌకర్యాలు తదితర విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అనాథ బాలలు, వసతి సౌకర్యం అవసరం ఉన్న బాలలు, విద్యకు దూరమవుతున్న బాలికలను గుర్తించి ఈ బాలసదనంలో చేర్పించాలని తెలిపారు ఇలాంటి బాలలకు ప్రభుత్వం అనేక రకాలుగా సహాయ సౌకర్యాలను అందిస్తుందని, సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా బాలికలందరికీ తగిన సమయంలో పౌష్టికాహారాన్ని అందించాలని, తగిన రక్షణ కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. కమిటీ సెక్రటరీ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ మాట్లాడుతూ జిల్లాలోని రక్షణ ఆదరణ కావలసిన బాలికలను గుర్తించి వారికి బాలసదనంలో ఆశ్రయం, విద్య, రక్షణ తదితర సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, వీరందరిని బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు నమ్రత- సైకియాట్రిస్ట్ జిల్లా ఆసుపత్రి, నాగరాజు, ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్, లూర్దు రాజు, కాఫెడ్ ఎన్జీవో వెంకటాపురం, సుమతి- బాలసదనం సూపరిండెంట్, కృష్ణవేణి- ప్రొటెక్షన్ ఆఫీసర్ బాలసదనం సిబ్బంది బాలికలు పాల్గొన్నారు.


## పిల్లల్లో రక్తహీనత రాకుండా చూడాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** 19సంవత్సారల్లోపు పిల్లలకు రక్తీహీనత రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. సోమవారం అనిమియా ముక్తు తెలంగాణ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1బి19 వయసు గల పిల్లలలో రక్తహీనతను తగ్గించే బాధ్యత, వైద్య ఆరోగ్యశాఖ ,ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లపై ఉందని, అన్ని శాఖల అధికారులు సంయుక్తంగా పనిచేసి ఆరోగ్యవంతమైన పిల్లలను తయారు చేయాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. అప్పయ్య మాట్లాడుతూ అంగన్ వాడి పిల్లలకు రక్తహీనత ఉన్నట్లయితే ఐరన్ పోలిక్ సిరప్, పాఠశాలల పిల్లలలో రక్తహీనత ఉన్నట్లయితే పింక్ ఐరన్ ఫోలిక్ మాత్రలు, 10బి19 వయసు పిల్లలకు బ్లూ ఐరన్ మాత్రలు ఇవ్వాలని తెలిపారు. దీనితో పాటు పిల్లలు బహిరంగ మలవిసర్జన చేయకూడదని, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుగు కోవాలని, కాఫీ ,టీ లాంటి పానీయాలు తీసుకోకుండా పాలు ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు సి బివిటమిన్ కలిగిన సిట్రస్ పండ్లు, గుడ్లు చేపలు, మటన్ లాంటి పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, ఈ అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం పిల్లల ఆరోగ్యం ఇమ్యునైజేషన్జేషన్ అధికారి. డాక్టర్ రణధీర్, జిల్లా సంక్షేమ అధికారి శిరీష, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి చంద్రకళ , డిప్యూటీ మాస్ మీడియా అధికారి సంపత్ ,సామాజిక ఆరోగ్య అధికారి పూర్ణ సంపత్ పాల్గొన్నారు.

## పురుషోత్తం రెడ్డికి ఘన నివాళులు



**కోదాడ ,సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** పురుషోత్తం రెడ్డి ఆశయాలు సాధించాలి అని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనా రాయణ అన్నారు. సోమవారం హైదరాబా దులో పౌర సరఫరాల, భారీ నీటి శాఖ మంత్రివర్యులు మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఉమ్మడి మహబూబ్‌నగర్ - నిజామాబాద్ జిల్లా
మంగళవారం । తెలంగాణ
1 అక్టోబర్ 2024
www.ninadam.co.in

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని పరామర్శించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 30(నినాదం న్యూస్ ) :** హైదరాబాద్ కొండాపూర్ లో రాష్ట్ర ఇరిగేషన్,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని పరామర్శించి వారి తండ్రి నలమంద పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్,ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య వారి వెంట ఉన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ పదవీవిరమణ అనివార్యం

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన ఇనుగాల పాపిరెడ్డి, ఆర్ఎస్ఐ ఎండి జలాలుద్దిన్ పోరెడ్డి రాజిరెడ్డి, రాయభారపు శ్రీనివాసులు ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ లు సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాలులో ఎస్పీ కిరణ్ ఖరే ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయమని పేర్కొన్నారు.. పదవీ విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని అన్నారు. అనంతరం రిటైర్ అవుతున్న పోలీసు అధికారులను ఎస్పీ పూలమాలలువేసి, శాలువాతో సత్కరించి, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, శ్రీకాంత్, రత్నం,కిరణ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత ఏం. యాదిరెడ్డి, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు సమావేశం

- మరిపెడ మోడల్ స్కూల్ ను క్రమ శిక్షణకు మారుపేరుగా తీర్చిదిద్దిన ప్రిన్సిపల్



**డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 30(నినాదం న్యూస్ ) :** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా ప్రేమ్ కుమార్ విధులను నిర్వహించారు.మోడల్ స్కూల్ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ,భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశాన్ని కూడా నేర్పించి విద్యార్థినీ విద్యార్థులతో పాటుగా వారి తల్లితండ్రుల మన్నలను పొంది ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రేమ్ కుమార్ మరిపెడ మండలంలో అందరికీ సుపరిచితుడే బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ కు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ తో పాటుగా అధ్యాపక బృందాన్ని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.మోడల్ స్కూల్ కోసం చేసిన సేవలను కొనియాడారు.ఈ వీడ్కోలు సమావేశంలో గణేష్,సుమన్,తీగల పృథ్వీ,పట్ల వంశీ,సాయి,నరసింహ, నవీన్,తరుణ్,నాగరాజు,ప్రవీణ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- పీఏసీఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్



**మహాముత్తారం, సెప్టెంబర్ 30 (నినాదం):** బ్యాంకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పీఏసీఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్ కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం( పీఏసీఎస్) సర్వసభ్య సమావేశంలో లో ఆయన మాట్లాడారు. బ్యాంకు ద్వారా రైతులకు సకాలంలో రుణాలు ఎరువులు అందిస్తున్నామని తెలిపారు. వరి పంట పండించిన రైతుల నుంచి సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తున్నామని చెప్పారు. రుణమాఫీ జరిగిన రైతులకు తిరిగి రుణాలు రెన్యువల్ చేసినట్లు తెలిపారు. బ్యాంకులో రుణాలు తీసుకునే రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి బ్యాంకు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. అర్హులైన వారందరికీ బ్యాంకు ద్వారా గోల్డ్ లోన్ బైక్ రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్టార్ రాజు, సీఈవో మార్క శ్రీధర్, వైస్ ఛైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, డైరెక్టర్ లు లింగమల్ల చిన్న రాజయ్య, ఇనుకొండ వెంకట్ రెడ్డి, అజ్మీరా సుజాత,తూడి భాస్కర్ రెడ్డి,వేల్పుల సమ్మక్క, కంపె రాజయ్య, సోదారి మల్లమ్మ రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన పశువైద్యాధికారి



**చింతపల్లి, సెప్టెంబర్ 30 ( నినాదం న్యూస్) :** మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో వైద్యాధికారిగా పనిచేస్తున్న జి.జే. పాల్ సోమవారం ఏసిబి వలలో చిక్కాడు. మండలంలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు గేదెల కొనుగోలు కోసం తీసుకున్న బ్యాంకు లోన్ కోసం గేదెలకు సంబంధించి హెల్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతూ పశువైద్యాధికారి జి. జే .పాల్ ను సంప్రదించగా వైద్యాధికారి 8 వేల రూపాయలను ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. దాంతో రైతు అంత మొత్తం ఇచ్చుకోలేనని కేవలం ?6వేల రూపాయలు ఇవ్వగలనని చెప్పడంతో జి జే. పాల్ సంతకం పెట్టడానికి అంగీకరించాడు. విసిగిపోయిన రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో సోమవారం



సదరు రైతు పశువైద్యాధికారి జి జె. పాల్ కు ఆరువేల రూపాయలను లంచంగా ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాల ఏసీబీ డిఎస్పి జగదీష్ చందర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజలను ఇబ్బంది పెడుతూ లంచాలు అడిగిన వెంటనే తమను సంప్రదించాలని సూచించారు. ఈ దాడులలో తనతో పాటు ఏసీబీ ఇన్స్పెక్టర్లు రామారావు వెంకట్రావు తదితరులు పాల్గొన్నట్లు డిఎస్పి తెలిపారు. లంచం తీసుకున్న పశు వైద్యాధికారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

# సి.యం.ఆర్. బియ్యం సేకరణ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్ ) :** సి.యం.ఆర్. బియ్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సి.యం.ఆర్. రైస్ సేకరణ పై సమీక్ష నిర్వహించారు. గత సమీక్ష సమావేశంలో మిల్లర్ల నుండి రోజువారీగా సేకరించాల్సిన బియ్యం సేకరించేకపోవడం పై కలక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం ఇవ్వని రైస్ మిల్లులలో తనిఖీ చేయాలని ఖరీఫ్ సీజన్ లో ఇచ్చిన వడ్లు వాస్తవంగా ఉన్నాయా లేవా? అనేది తనిఖీ చేసి సరిగ్గా నిల్వలు లేకుంటే కేసులు బుక్ చేయాలని ఆదేశించారు.రైస్ మిల్లుల తనిఖీ రెండు రోజుల్లో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని, రైస్ మిల్లర్ల నుండి రైస్ ఇప్పించే బాధ్యత డిప్యూటీ తహసీల్దార్లు తీసుకోవాలని ఆదేశించారు. కాలయాపన చేసిన నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని సివిల్ సప్లై డి.టి.లను హెచ్చరించారు. అక్టోబర్ 5న వరి కొనుగోలు పై జిల్లా స్థాయి సమావేశానికి ఏర్పాట్లు చేయాలి వరి కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లకు, లారి ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు, వ్యవసాయ విస్తీర్ణాధికారులకు అక్టోబర్ 5 వ తేదీన జిల్లా స్థాయి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పి.ఏ.సి.ఎస్, ఐ.కే.పి., మెప్మా, ట్రాన్స్పోర్ట్ తదితర సంబంధిన వారు ఎవరెవరిని, ఎంతమందిని పిలవాలో ప్రణాలిక చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి దొడ్డు రకమా లేదా సన్న రకామా అనేది సాంకేతికంగా తెలుసుకోడానికి కొత్తగా డైల్ మైక్రో యంత్రాన్ని ప్రతి పి. ఏ.సి.ఎస్ కు ఒకటి చొప్పున కొని వాడకం పై శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. ఈసారి సన్న రకం వడ్లకు ప్రభుత్వం తరపున క్వింటాలుకు రూ.500 చొప్పున ప్రోత్సాహకం ఇస్తున్నందున గతంలో కంటే రెండు మూడింతలు అధిక వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున దాదాపు 300 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన మేరకు గన్ని బ్యాగులు, తమ కొలిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలు, తాలు వేరు చేసేందుకు ఫ్యాన్ లు సమకూర్చుకోవాలని సూచించారు.
అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లయి అధికారి కాశి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, జిల్లా తూనికలు కొలతల అధికారి డి. సత్యనారాయణ, డి.పి.యం. అరుణ, డి.యం. ఇర్ఫాన్, సివిల్ సప్లై డి.టి లు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల వృద్ధి నియంత్రణకు శస్త్ర చికిత్సా కేంద్రం ఏర్పాటు చేయాలి

- మున్సిపల్ కమిషనర్ కు కలెక్టర్ ఆదేశం
- భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో కుక్కల వృద్ధి నియంత్రణకు శస్త్ర చికిత్సల కేంద్రం ఏర్పాటుపై మున్సిపల్, పశు సంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కల సంఖ్య పెరుగుతుండటంతో పాటు వాటి ద్వారా ఎదురవుతున్న సమస్యలు, ప్రజలు కుక్కకాటుకు గురవుతున్న సందర్భంగా ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని వృద్ధి నియంత్రణ కు శస్త్ర చికిత్సలు చేసేందుకు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కుక్కల నియంత్రణలో భాగంగా, వాటికి శస్త్ర చికిత్సలు నిర్వహించి, జనన నియంత్రణ చేయడానికి ప్రత్యేక కుక్కల జనన నియంత్రణ కేంద్రం ఏ బి సి సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ చర్య ద్వారా వీధి కుక్కల సమస్యను పరిష్కరించడానికి అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వీధి కుక్కల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలు, అలాగే కుక్క కాటు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రాధాన్యతగా ముందస్తుగా ఆయా ప్రాంతాల్లోని కుక్కలను పట్టి శస్త్ర చికిత్సల కేంద్రంలో శస్త్ర చికిత్సలు చేయాలని, శస్త్ర చికిత్స అనంతరం తిరిగి అదే ప్రాంతంలో క్షేమంగా వదిలి పెట్టాలని ఆదేశించారు. కుక్కల సంఖ్య నియంత్రణ కోసం శస్త్ర చికిత్సల ప్రాధాన్యతను గుర్తించామని, ఆ చర్యల అమలుకు కేంద్రం ఏర్పాటుతో పాటు శస్త్ర చికిత్సలు నిర్వహించే విధముగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ పశు సంవర్ధక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏ.బి.సి కేంద్రంలో కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహించడం ద్వారా వీధి కుక్కల సంఖ్యను నియంత్రించి, కుక్కల కాటు నుండి ప్రజలను రక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టడం ద్వారా కుక్కల వృద్ధి నియంత్రణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరియు జంతు సంక్షేమానికి తోడ్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక

- జిల్లాలో బతుకమ్మ సంబురాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం
- భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో అక్టోబర్ 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాలు, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలలో భాగంగా అక్టోబర్ 2వ తేదీన ప్రత్యేక గ్రామసభలు నిర్వహణ తదితర అంశాలపై సోమవారం అన్ని మండలాల ఎంపిడివోలు,ఎంపీవోలు, గ్రామ పంచాయతి కార్యదర్శులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంబరాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పంచాయతి రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో బతుకమ్మ సంబరాలను విజయవంతంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. మహిళలు బతుకమ్మ ఆడిన తరువాత చెరువుల్లో నిమజ్జనం చేస్తారని నిమజ్జన ఘాట్లు వద్ద విద్యుత్ ఏర్పాట్లు, పారిశుద్ధ్య కార్యక్ర మాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలు నీళ్లలోకి దిగకుండా భద్రతపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా 2వ తేదీ ప్రతి గ్రామపంచా యతీలో ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించాలని ఆదేశించారు. అక్టోబర్ 17వ తేది నుండి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టామని 2వ గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. ప్రత్యేక గ్రామసభల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో చేపట్టిన చర్యలు వివరించాలని తెలిపారు. అలాగే గ్రామాల అభివృద్ధికి ఉపాధిహామీ పథకం పనులు గుర్తించడానికి గ్రామ సభలు నిర్వహించి పనులను గుర్తించాలని అన్నారు. అక్టోబర్ 2వ తేదీన పారిశుధ్య కార్మికు లకు సన్మానాలు చేయాలని అన్నారు. మహిళా శక్తి కాంటీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, డిఆర్డీఓ అవినాష్, అన్ని మండలాల ఎంపిడివోలు, ఎంపివోలు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలి

- ఓపెన్ ఇంటర్, ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి
- సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అక్టోబర్ 3 నుండి 9 వరకు జిల్లాలో జరిగే ఓపెన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ తన చాంబర్ లో విద్యాశాఖ సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మాడల్ స్కూల్ బండారుపల్లిలో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, పదవతరగతికి సంబంధించి సెంటర్‌లో129 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి సెంటర్లో 106 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయి0చాలన్నారు. పరీక్షలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఎన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటలలోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవెన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ జయదేవ్, ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి.రఫీక్, తపాలా శాఖ అధికారి లోకేష్, ఆర్టీసీ అధికారి వెంకటేశ్వర్లు, ఎలక్ట్రిసిటీ అధికారి వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు శిక్షణ పూర్తి

- ఈవెంట్ మేనేజ్మెంట్ పూర్తిచేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను అందజేత
- భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయ హాలులో మహిళా శక్తి కాంటీన్లు ఏర్పాటులో శిక్షణ పూర్తి చేసుకున్న మండల సమాఖ్య సభ్యులకు, ఈవెంట్ మేనేజ్మెంట్ పూర్తిచేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాంటీన్లు విజయవంతంగా నిర్వహించేందుకు శిక్షణా కార్యక్రమాలు సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ఇందిర మహిళా శక్తి కాంటీన్లు, మహిళా సాధికారతకు తోడ్పడే ముఖ్యమైన ప్రాజెక్టు అని వివిధ మండల మహిళా సమాఖ్య సభ్యులు నిర్వహిస్తారని అన్నారు. పమహిళలు హెూటల్ మేనేజ్మెంట్ మరియు ఈవెంట్ మేనేజ్మెంట్ శిక్షణను పూర్తి చేయడం ద్వారా, కాంటీన్ల నిర్వహణలో ఉన్న సవాళ్లను అధిగమించి, మరింత విజయవంతంగా నడిపేందుకు దోహదపడతాయని అన్నారు. మహిళా శక్తి కాంటీన్లు మహిళలకు ఆర్థికంగా స్వావలంబనం సాధించే దిశగా కీలకంగా మారనున్నాయని తెలిపారు. శిక్షణ పొందిన మహిళా సభ్యులు కాంటీన్ల నిర్వహణలో కొత్త ప్రమాణాలు నెలకొల్పి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతకు మరింత మద్దతు ఇవ్వడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల మహిళల జీవనోపాధిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ అవినాష్, ఏపీడీ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులపై కేసు నమోదు

- పోలీస్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు
- పట్టణ సీఐ వరగంటి రవి



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి ఆంజనేయస్వామి ఆలయ స్వామిపంలో సోమవారం ఉదయం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకుని విచారించగా వారిపై దృష్టిగా ప్రవర్తించి పోలీసుల సెల్ఫోన్ తోపాటు వారి ద్విచక్ర వాహన తాళంచెవి లాక్కున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి తిరుపతిపే వెంకటేష్ అనే వ్యక్తి సోమవారం ఉదయం సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి హనుమాన్ టెంపుల్ సందులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాడని విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ హెూంగార్డు జలీల్ వీరిని ఆపి వివరాలు అడగగా పోలీస్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా వారి విధి నిర్వహణను అడ్డుకున్నందుకు వెంకటేష్ పై కానిస్టేబుల్ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. గతంలో కూడా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న కొంతమంది వ్యక్తులు గతంలో పోలీసులపై దృష్టిగా ప్రవర్తిస్తే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందని అయినప్పటికీ వీరిలో మార్పు రావడంలేదని ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు.

# 11 రోజులపాటు రాజకీయాలకు పూర్తి దూరం



- పూర్తిగా మహాశక్తి అమ్మవారి సేవకే పరిమితమైన సంజయ్
- 2011లో ఒక్కడితో మొదలైన బండి సంజయ్ భవానీ దీక్ష
- నేడు సంజయ్ తోపాటు వేలాది మంది భవానీ దీక్ష స్వీకరణ
- 14 ఏళ్లుగా ప్రతి ఏటా క్రమం తప్పకుండా దీక్ష స్వీకరిస్తున్న సంజయ్

**కరీంనగర్, సెప్టెంబర్ 30(నినాదం న్యూస్ ) :** శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఉదయం కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారి ఆలయంలో 'భవానీ దీక్ష' చేపట్టారు. ఆయనతోపాటు వందలాది మంది బీజేపీ కార్యకర్తలు, నాయకులు భవానీ దీక్ష చేపట్టారు. ఈరోజు నుండి విజయదశమి వరకు బండి సంజయ్ రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారు. సామాన్య భక్తుడివలే మహాశక్తి అమ్మవారి సన్నిధిలోనే ఎక్కువ సమయం గడపుతూ అమ్మవారిని సేవిస్తారు.బండి సంజయ్ భవానీ దీక్ష చేపట్టడం 14వసారి. మహాశక్తి అమ్మవార్ల ఆలయ ప్రతిష్టాత్మక మహెూత్సవం సందర్భంగా 2011లో తొలిసారిగా బండి సంజయ్ 'భవానీ దీక్ష' చేపట్టారు. ఆనాడుతో ఆయనతోపాటు మరో ఐదారుగురు మాత్రమే ఆనాడు దీక్ష చేపట్టారు. అధ్యాత్మకంగా హిందువులందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలని, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ భవానీ దీక్ష చేపట్టాలనే ఉద్దేశంతో బండి సంజయ్ ప్రోత్సహిస్తున్నారు. ఖర్చుతో పనిలేకుండా, భవానీ దీక్ష చేపట్టాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవార్ల ఆలయంలోనే అన్ని ఏర్పాట్లు చేశారు. భవానీ దీక్ష చేపట్టే భక్తులందరికీ దేవాలయంలో చేపట్టే అన్ని రకాల పూజలు, సేవలు ఉచితంగా అందుబాటులో ఉంచారు. భగవంతుడికి భక్తులందరూ సమానమేనని చాటి చెప్పేందుకు ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నారు. బండి సంజయ్ ప్రోత్సహంవల్ల నేడు కరీంనగర్ లో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏటా వేలాది మంది భక్తులు 'భవానీ దీక్ష' చేపడుతున్నారు. ఎంపీగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ అంచెలంచెలుగా ఎదుగుతున్నప్పటికీ భవానీ దీక్షను మాత్రం క్రమం తప్పకుండా కొనసాగిస్తూనే ఉన్నారు. బండి సంజయ్ నిత్యం బిజీగా ఉన్నప్పటికీ ఈ 11 రోజులు మాత్రం భవానీ దీక్ష చేస్తున్న భక్తులతో మమేకమై ఆలయంలోనే అమ్మవారిని సేవిస్తూ నిత్య పూజలు చేయనున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యే వరకు భవానీ దీక్ష చేపడుతున్న వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయ ఆవరణలో అన్నదానం ఏర్పాటు చేశారు. బండి సంజయ్ సైతం వారితో కలిసి భోజనం చేస్తారు.

మహాశక్తి అమ్మవార్ల ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు ప్రతిరోజు సాయంత్రం నుండి రాత్రి పొద్దుపోయే వరకు భక్తులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు రాత్రి 9 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో దాండియా కార్యక్రమం నిర్వహించనున్నారు. మహిళలు, చిన్నారులు వేల సంఖ్యలో హాజరై ఈ దాండియా ఆడుతూ ఆలయానికి వచ్చే భక్తులందరినీ అలరించనున్నారు.

## గ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషణ దినోత్సవం

- ఆహార పదార్థాలను రుచి చూసిన మంత్రులు ,అధికారులు
- మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, సెప్టెంబర్30(నినాదం న్యూస్) :** మానకొండూర్ నియోజకవర్గం మానకొండూర్ బాలికల ఉన్నత పాఠశాలలో గ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషణ దినోత్సవం సందర్భంగా పోషణ ఆరోగ్య జాతర కార్యక్రమం.ముఖ్య అతిథిగా హాజరైన మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్ స్థానిక శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ,పోషణ ఆరోగ్య జాతర సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించిన మంత్రులు సీతక్క , పొన్నం ప్రభాకర్ స్టాల్ లలో పిల్లల పోషణ కు సంబంధించిన ఆహార పదార్థాలను రుచి చూసిన మంత్రులు అధికారులు,అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరం పరిశీలన చేసి అనంతరం జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకటి కరుణ , డైరెక్టర్ క్రాంతి వెస్లి , మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బంద్రు శోభారాణి ,కలెక్టర్ ప్రమేల సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ , మున్సిపల్ కమిషనర్ ఛాహత్ భాజ్ పెయ్ యూనిసేఫ్ ప్రతినిధి జలాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తిదాయకం

- పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ వాలి బెగ్, హెడ్ కానిస్టేబుల్ రాజయ్య లను సోమవారం శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించిన ఎస్పి జ్ఞాపికను అందజేశారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ అశోక్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్, వేణు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు



**జగిత్యాల, సెప్టెంబర్ 30( నినాదం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను స్వతర పరిష్కార మార్గం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ పి . రాంబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీవోల తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 47 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల,ఆర్డిఒలు మధు సుధన్, శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తోంది

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చేల్పూరి రాము ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలోని వరి పొలాలను సదర్శన అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ. రైతు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలే మార్గమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వరికి 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక సన్న రకాలకు మాత్రమే బోనస్ ఇస్తామనడం సిగ్గుచేటు అన్నారు. దొడ్డు రకాల వడ్లకు కూడా500, బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులకు 2, లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పారు. రైతులకు, మరియు కౌలు రైతులకు, రైతు భరోసా ఎకరానికి 15,000 వేల రూపాయలు భూమి లేని రైతు కూలీలకు 12,000 వేల రూపాయలు ఇస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక అనేక కొర్రీలు పెడుతూ ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. వెంటనే మ్యానుఫెస్టోలో, ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. లేనియెడల రైతులను రైతు కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు రైతు సంఘం నాయకులు ఉజ్జతుల రవి, ఆరెల్లి ఓదెల్, సప్పి శ్రీనివాస్, విక్రమ్, వెంకటేశ్వర్లు, కొమురయ్య,రాజయ్య,తిరుపతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## క్రిస్టల్ హైబ్రిడ్ పత్తితో రైతులకు అధిక లాభాలు



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** పత్తి పంటలో అధిక దిగుబడి వచ్చే క్రిస్టల్ సిసిహెచ్ 369 రకం పత్తి రైతులకు అధిక దిగుబడు లు పొందవచ్చని కరీంనగర్ జిల్లా క్రిస్టల్ టీం ఇంచార్జ్ మనోహర్ రెడ్డి అన్నారు జమ్మికుంట మండలంలోని కాపులపల్లి గ్రామానికి చెందిన కాంతాల శ్రీనివాస్ రెడ్డి అనే రైతు తనకున్న రెండు ఎకరాలలో క్రిస్టల్ సిసిహెచ్ 369 రకం పత్తి పంట వేయగా సోమవారం అట్టి కంపెనీ వారు సుమారు 200 మంది రైతులతో కలిసి పంటను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్టల్ చాలా రకాల పత్తి మొక్కజొన్న విత్తనాలు ఉన్నాయని రైతులకు అధిక దిగుబడులు వస్తాయని సుమారు ఒక చెట్టుకు 100 కాయల వరకు ఉంటాయని ఈ పత్తి రకం పత్తి బుగ్గ అధిక బరువును కలిగి ఉంటుందని అన్నారు కాయ పరిమాణం పెద్దగా ఉంటుందని గులాబీ రంగు పురుగును తట్టు కుంటుందని పంటకాలం 120రోజుల నుండి 130 రోజులు ఉంటుందని పత్తి నాణ్యత ప్రమాణాలతో కలిగి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ ప్రకాష్ ఫర్టిలైజర్స్ జమ్మికుంట ఫీల్డ్ ఆఫీసర్ పి రాజమౌళి లా తోపాటు సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ మారథాన్ ను విజయవంతం చేయండి


- అక్టోబర్ 2 నేషనల్ యాంటీ డ్రగ్ డే
- సాహితీ ఫాండేషన్ ఆధ్వర్యంలో అవేర్నెస్ ర్యాలీ
- ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** అక్టోబర్ 2 జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని సాహితీ ఫౌండేషన్ (ఎన్ జి ఓ ) చైర్మన్ శ్రీ రాముల కుమార్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవ ర్యాలీ ని చేపట్టనున్నట్లు కోఆర్డినేటర్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ప్రధానమైన సమస్య మాదకద్రవ్యాల బారిన పడి యువత చెడిపోతున్నారని, బంగారు లాంటి భవిష్యత్తును నాశనం చేసు కొని సమాజంలో దేనికి ఉపయోగపడని వ్యక్తులుగా తయారవు తున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాన్ టీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా మన హుజురాబాద్ పట్టణంలో అవేర్నెస్ ర్యాలీ వ్యవసాయ మార్కెట్ దగ్గర నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా పాత ఎల్ఐసి బిల్డింగ్ వరకు బుధవారం ఉదయం 7గంటలకు కార్యక్రమం నిర్వహించనున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమానికి మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, పత్రిక మిత్రులు పాల్గొని యువతను చెడు వ్యసనాలకు లోను కాకు ండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని విజ్ఞప్తి చేశారు.

## చిన్ననాటి స్నేహితురాలికి అండగా నిలిచిన మిత్రులు

- అనారోగ్యంతో తల్లి మృతి.. ఆదుకున్న స్నేహితులు



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** వీణవంక మండల కేంద్రానికి చెందిన గొట్టే భాగ్యమ్మ అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. భాగ్యమ్మ కూతురు స్వర్ణలత తో కలిసి చదువుకున్న 2010 - 11 వ సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు తన స్నేహితురాలికి అండగా నిలిచారు. నిరుపేద కుటుంబానికి చెందిన స్వర్ణలత తన తల్లి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు ఆ కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేయాలి అన్న దృఢ సంకల్పంతో వారి మిత్ర బృందం అందరూ కలిసి 7400 రూపాయలను ఆమెకు అందిం చారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులు మాట్లాడుతూ, సంతోషంగా ఉన్నప్పుడు స్నేహం చేయడం గొప్ప కాదని కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడడం నిజమైన స్నేహితుల లక్ష్యమని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా స్వర్ణలత కు అండగా నిలుస్తామని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అశోక్ వంశీకృష్ణ రాకేష్ శ్రీధర్ సాయికుమార్ సునీత ప్రసన్న గీతాంజలి అనూష పూర్ణిమ మౌనిక మమత సునీల్ రేవతి శ్రావణి పద్మ నయీమ్ అజయ్ మహాత్మా ప్రదీప్ సంతోష్ తిరుపతి ప్రశాంత్ తో పాటు పలువురు పదో తరగతి మిత్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

- న్యూ మిలీనియం ప్లే స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు
- అలరించిన విద్యార్థుల బతుకమ్మ వేడుకలు
- తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం బతుకమ్మ
- న్యూ మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి





**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** తెలంగాణ సాంప్రదాయాలకు సంస్కృతికి ప్రత్యేక బతుకమ్మ పండుగ అని అలాంటి పండుగను ముందస్తుగా ఘనంగా నిర్వహించిన న్యూ మిలీనియం ప్లే స్కూల్ విద్యార్థులు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని న్యూ మిలీనియం ప్లే స్కూల్ లో ఏర్పాటు చేసిన ముందస్తు బతుకమ్మ సంబరాలలో వీణవంక మాజీ ఎంపీపీ న్యూ మిలీనియం స్కూల్స్ వైస్ చైర్మన్ రేణుక తిరుపతిరెడ్డి పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొని ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మిలీనియం స్కూల్స్ చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాంప్రదాయాలకు సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని వారు అన్నారు. తెలంగాణలో సుమారు 15 రోజులపాటు నిర్వహించుకునే పెద్ద పండగ బతుకమ్మ పండుగ అని వారు అన్నారు. అక్టోబర్ రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ వేడుకలను రెండు రోజులు ముందుగానే మా పాఠశాలలో ఘనంగా నిర్వహించామని విద్యార్థులందరూ కూడా పట్టుబట్టలు ధరించి బతకమ్మ లను పేర్చు కొని ఉపాధ్యాయులతో కలిసి సంబరాలు చేసుకోవడం జరిగిందని వారు అన్నారు. ఓవైపు విద్యార్థుల కోలాటాలు మరోవైపు బతుకమ్మ పాటలతో విద్యార్థులు ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. న్యూ మిలీనియం స్కూల్స్ లో విద్యతోపాటు విద్యార్థులకు వివిధ కల్చరల్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారి యొక్క విశిష్టతను తెలపడం అనవాయతిగా కొనసాగుతుందని పండగ ఏదైనా దాని విశిష్టతను తెలుపుతూ విద్యార్థుల్లో పండుగల ప్రాముఖ్యతను తెలుసుకునే విధంగా వారికి వివరించడం జరుగుతుందని వారు అన్నారు. చదువు సంస్కారం తో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో న్యూ మిలీనియం స్కూల్స్ ముందంజలో ఉంటుందని వారు అన్నారు. కార్యక్రమంలో వీణవంక మాజీ ఎంపీపీ న్యూ మిలీనియం స్కూల్స్ వైస్ చైర్మన్ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం

- లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో జిల్లాలో మొదటి స్థానం
- సిబ్బందిని అభినందించి సన్మానించిన ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్
- సన్మానం మా బాధ్యతను మరింత పెంచింది
- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి





**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** ఇటీవల మెగా లోక్ అదాలత్ లో జమ్మికుంట పోలీస్ స్టేషన్ నుండి అత్యధిక కేసులను పరిష్కరించి జిల్లాలోని మొదటి స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి సోమవారం తన కార్యాలయంలో జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తోపాటు పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించి ఘనంగా సన్మానించారు. ఏసీబీ సన్మానించిన వారిలో జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి హెడ్ కానిస్టేబుల్స్ నెల్లి మోహన్, బి శ్రీనివాస్, కానిస్టేబుల్ బి మల్లయ్య , హెూంగార్డు జి అశోక్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన మెగా లోక్ అదాలత్ లో హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులలో 471 కేసులను సిబ్బంది పరిష్కరించడంలో వారు తీసుకున్న చొరవ అభినంద నీయమని కేసుల పరిష్కారంలో జిల్లాలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా ఆయన సిబ్బంది పనితీరును అభినందించి వారిని సన్మానించడం జరిగింది. అనంతరం సిఐ వరగంటి రవి మాట్లాడుతూ, మెగా లోక్ అదాలత్ లో 471 కేసులను పరిష్కరించడంలో మా సిబ్బంది పడ్డ శ్రమ వృధా కాలేదని కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆదేశాలనుసారం ఎసిపి సిహెచ్ శ్రీనివాస్ జి పర్యవేక్షణలో ఈ కేసులను పరిష్కరించామని ఆయన తెలిపారు. రాజీ మార్గమే రాచ మార్గమని ఆ సిద్ధాంతాన్ని నమ్మి వివిధ కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఇరువర్గాలను పిలిపించి వారిని ఒప్పించి రాజీ పడేలా చేయడంలో మేము విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. కక్ష దారులు సైతం రాజీ మార్గమే రాజమార్గం అని నమ్మి క్షణికావేశం లో పెట్టుకున్న కేసులను ఉపసంహరించు కొని అందరు కలిసి పోవడం అభినందించదగ్గ విషయమని సీఐ పేర్కొన్నారు. కక్ష దారులను వెతికి పట్టుకొని వారితో సంప్రదింపులు జరిపి కేసుల యొక్క ప్రాముఖ్యత వారికి తెలియజేస్తూ రాజీ పడడం వల్ల వచ్చే లాభనష్టాలను వారికి వివరిస్తూ 471 కేసులను పరిష్కరించడం సంతోషంగా ఉందని జిల్లాలోనే జమ్మికుంట పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో నిలవడం మాలో మరింత ఉత్సాహాన్ని నింపిందని ఆయన అన్నారు.ఈ కేసుల పరిష్కారం విషయంలో కష్టపడ్డ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.చేసే వృత్తిని కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేస్తే ఫలితం వస్తుందని ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించి వారి సూచన మేరకు ఈ కార్యక్రమం విజయవంతం చేశామని హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్ అన్నారు. మా ఇది నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.సబ్ డివిజన్ పోలీసుల సేవలు అభినందనీయం. హుజురాబాద్,ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి. జిల్లాలోనే లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట పోలీస్ సిబ్బందితోపాటు సబ్ డివిజన్ పరిధిలో గల ఇల్లంతకుంట వీణవంక మండలాల పోలీస్ స్టేషన్లో కూడా కేసుల పరిష్కారంలో అధికారులు సిబ్బంది సఫలీకృతులయ్యారని ఈ సందర్భంగా వారిని కూడా ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగిందని ఎసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ సీఐ తిరుమల గౌడ్ జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ వీణవంక ఎస్సై తోట తిరుపతి ఇల్లంతకుంట ఎస్సై రాజకుమార్ తో పాటు పలువురు హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ హెూంగార్డులు ఉన్నారు.

## స్రవంతి జూనియర్ కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు

- ప్రకృతిలోని పూలను పూజించే సంస్కృతి తెలంగాణది



**జమ్మికుంట, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు... విద్యార్థినిలు, అధ్యాపకులు బతుకమ్మలతో ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో ప్రాధాన్యత, విశిష్టత ఉన్నాయని అన్నారు...ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ అని,తొమ్మిది రోజులు తొమ్మిది రకాల ప్రసాదాలతో పూజిస్తూ, తీరొక్క పూలతో పూజిస్తారని అన్నారు.. ప్రేమానురాగాలకు ప్రతీక అని, ఆడపడుచులకు అతి పెద్ద పండుగ బతుకు పండగ అని అభివర్ణించారు. మన సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు,ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు,కళాశాల డైరెక్టర్లు కొండ విజయ్, రహమాన్ ఖాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తామర ఆకుల టీ తాగితే ..

ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..!



**తామర ఆకుల నుంచి తయారు చేసిన టీ అనేది ఒక రకమైన హెర్బల్ టీ. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ టీని ఎండిన తామర ఆకులతో తయారు చేస్తారు. తామర ఆకుల టీ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది.దీనితో అనేక రకాల చిన్నా పెద్ద సమస్యల నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చు. మొదట చైనాలో ఈ టీని ఎక్కువగా తాగేవారు. ఇప్పుడు ఆసియా అంతట ఫేమస్ అయ్యిది.**



తామర ఆకులతో తయారు చేసిన టీ తాగితే అందులో పోటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. తామర ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ ఆకులతో తయారు చేసిన టీ తాగితే శరీరంలో వాపు, చికాకు తగ్గుతుంది.

తామర ఆకుల్లో జీవక్రియను పెంచేందుకు సహాయపడే పోషకాలు ఉన్నాయి. ఇవి వేగంగా బరువు తగ్గేందుకు దారి తీస్తాయి. తామర ఆకులతో తయారు చేసిన టీలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.

తామర ఆకుల్లో ఫ్లేవనాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్ ను కంట్రోల్లో ఉంచి గుండెను కాపాడుతాయి. లోటస్ టీ తాగడం ద్వారా శరీర నొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. దీనివల్ల వాపు కూడా తగ్గుతుంది. తామర ఆకులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి.

లోటస్ టీ తాగడం ద్వారా ఒత్తిడి, ఆందోళనను నివారించవచ్చు. ఈ పువ్వులో ఉండే పోషకాలు మిమ్మల్ని రిలాక్స్‌గా చేస్తాయి. మీరు చాలా అలసిపోయినట్లు అనిపిస్తే, లోటస్ టీ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీంతో శరీరంలో ఎనర్జీ లెవెల్ పెరుగుతుంది.

# నోట్లో వేసుకుంటే చాలు..

## ఇలాంటి సమస్యలన్నీ పరార్..!

**లవంగాలలో పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ ఉంటాయి. ఇది ఓ రకమైన యాంటీ ఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తుంది. అంతేకాకుండా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. ప్రతిరోజూ లవంగం తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ వ్యవస్థ బలపడుతుంది. ముఖ్యంగా ఇందులో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. లవంగం సీజనల్ వ్యాధులు, జలుబు, ఫ్లూ నుంచి దూరంగా ఉంచుతుంది**



లవంగాలు జీర్ణ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. జీర్ణ ఎంజైమ్స్ ఉత్పత్తికి ప్రేరేపిస్తుంది. ఆహారాన్ని విడగొట్టడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఖనిజాలను గ్రహిస్తుంది. ముఖ్యంగా అజీర్తి, కడుపులో గ్యాస్, మలబద్ధకం సమస్య నుంచి విముక్తి కలిగిస్తుంది. జీర్ణ సమస్యలు రాకుండా నేచురల్ రెమిడీలా పనిచేస్తుంది.

లవంగంలో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటాయి. ఇందులో యుగెనల్ ఉంటుంది. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ఇది క్రమంగా ప్రాణాంతక వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతుంది. లవంగాలని తీసుకుంటే ఆర్థరైటీస్, గుండె సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, పంటి నొప్పి, కడుపుపూతల వంటి సమస్యలను నివారిస్తాయి.

లవంగం ఎన్నో ఏళ్లుగా వివిధ మెడిసిన్స్‌లో కూడా ఉపయోగిస్తున్నారు. ఇది పంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లవంగంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు కూడా ఉంటాయి. అంతేకాదు చిగుళ్ల సమస్య, పిప్పి పన్ను సమస్యకు ఎఫెక్టీవ్ రెమిడీ. లవంగంలో నోట్లో వేసుకుంటే చాలు మంచి రిఫ్రెష్మెంట్‌గా పనిచేస్తుంది. లవంగంలో నేచురల్ ఎనెస్థెటిక్ గుణాలు ఉంటాయి. పంటి సమస్య నుంచి కాపాడు తుంది.రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహిస్తాయి. మీ డైట్లో లవంగం చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఇది ఇన్సులిన్ నిరోధకతను మెరుగు చేస్తుంది. మెటబాలిజం రేటును ప్రేరేపిస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటీస్‌ను తగ్గిస్తుంది. రక్తంలో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. లవంగం రొంప సమస్యలు తగ్గిస్తుంది. అస్తమా, బ్రాంకైటీస్, దగ్గు చికిత్సగా ఉపయోగిస్తారు.



# ఖాళీ కడుపుతో ఓ కప్పు తిన్నారంటే..

## డయాబెటిస్‌తో పాటు ఆ సమస్యలన్నీ పరారే..






**బొప్పాయి పండులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండు ఏడాది పొడవునా దొరుకుతుంది.. దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. బొప్పాయిలో విటమిన్లు, ఖనిజాలతో పాటు పొటాషియం, ఫైబర్, ఫోలేట్ పుష్కలంగా ఉన్నాయి. ఇది అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుంది.. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ ఒక కప్పు బొప్పాయి ముక్కలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే.. శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయి.. ఏమౌతుంది.. అనే విషయాలను తెలుసుకోండి..**

బొప్పాయి పండును ఖాళీ కడుపుతో తింటే జీర్ణవ్యవస్థ బలపడటంతో పాటు పొట్ట సమస్యలను నివారిస్తుంది. ముఖ్యంగా మలబద్ధకంతో బాధపడే వారికి ఈ పండు చాలా మేలు చేస్తుంది. మలబద్ధకంతో బాధపడేవారు ఉదయాన్నే దీన్ని తీసుకోవాలి. ఫైబర్ పుష్కలంగా ఉన్నందున, ఇది ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. బొప్పాయిని ఖాళీ కడుపుతో తింటే అజీర్ణం, ఎసిడిటీ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి.

బొప్పాయిలోని పోషకాలు డెడ్ స్కిన్‌ను తొలగించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇది మృతకణాలను తొలగిస్తుంది.. తేమగా ఉంచుతుంది. రంధ్రాలను శుభ్రపరుస్తుంది.. ఇంకా చర్మంపై ముడుతలను నివారిస్తుంది. అంతేకాకుండా.. చర్మం నిగారింపు కూడా పెరుగుతుంది..



ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పచ్చి బొప్పాయి తీసుకోవడం వల్ల డయాబెటిక్ పేషెంట్లకు మేలు జరుగుతుంది.. దీనిలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇంకా చక్కెర తక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, ఖాళీ కడుపుతో ఈ పండును తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి.. స్థిరీకరించడానికి సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ పండును ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది.

బొప్పాయిలో పొటాషియం, ఫైబర్, విటమిన్లు వంటి గుండె-ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కారణంగా, గుండె ధమనులు మూసుకుపోతాయి.. ఇరుకైనవిగా మారుతాయి. అటువంటి పరిస్థితిలో బొప్పాయి తినడం కొలెస్ట్రాల్ స్థాయిలను సాధారణీకరిస్తుంది. బొప్పాయి మీ గుండెకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

పీరియడ్స్ సమయంలో వచ్చే తిమ్మిర్లు, నొప్పిని తగ్గించడంలో బొప్పాయి ఉపయోగపడుతుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. బొప్పాయిలోని కెరోటిన్ రుతుచక్రాన్ని నియంత్రిస్తుంది. ఈ కెరోటిన్ ఈస్ట్రోజెన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుంది.

బొప్పాయి తినడం వల్ల శరీరానికి శక్తి వస్తుందని, అధిక కొవ్వు తగ్గుతుందని కొందరికే తెలుసు. బొప్పాయిని స్లైస్‌లుగా కట్ చేసి దానికి నల్ల ఉప్పు.. మిరయాల పొడి జోడించి అల్పాహారంగా తినవచ్చు

నినాదం మార్కెట్

NINADAM MARKET

# స్టాక్ మార్కెట్ లో ఐపీవో హంగామా..

## అక్టోబర్‌లో రానున్న కంపెనీలు ఇవే..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) గురించి మనందరికీ తెలిసిందే. ఈ క్రికెట్ లీగ్ జరిగే దాదాపు రెండు నెలల పాటు ఎక్కడ చూసినా దాని పైనే చర్చ జరుగుతుంది.మ్యాచ్‌ల తీరు, ఆటగాళ్ల ప్రతిభ, స్టేడియంలో అభిమానుల సందడికి సంబంధించిన , విశేషాలతో సందడిగా ఉంటుంది. ఇదే విధంగా స్టాక్ మార్కెట్ లో ప్రస్తుతం ఐపీవో సందడి నెలకొంది. ఐపీవో అంటే ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్. దీనిలో వివిధ కంపెనీలు తమ షేర్లను విక్రయిస్తాయి. స్టాక్ మార్కెట్ లో పెట్టుబడి పెట్టాలనుకునే వారందరూ ఐపీవోకు వచ్చే కంపెనీల కోసం ఎదురుచూస్తుంటారు. దేశంలో ఇప్పుడు ఐపీవో సందడి నెలకొంది. సెప్టెంబర్ నెలతో ఈ హడావుడి ఆగిపోతుందని భావించారు. అయితే అక్టోబర్ లో ప్రముఖ కంపెనీలు ఐపీవోకు రానున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్ లో జోష్ కొనసాగుతుంది.



ఈ ఏడాది సెప్టెంబర్ లో పలు కంపెనీలు ఐపీవోకు వచ్చాయి. నెలంతా స్టాక్ మార్కెట్ లో సందడి బ్బాగా నెలకొంది. దాదాపు 14 ఏళ్లలో అత్యంత రద్దీగా లావాదేవీలు ఈ నెలలో జరిగాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా కితాబు ఇచ్చింది. సెప్టెంబర్ పూర్తవడంతో సందడి తగ్గిపోతుందని అందరూ భావించారు. అయితే అక్టోబర్ నుంచి అర డజను కంటే ఎక్కువ కంపెనీలు ఐపీవోకు రానున్నాయి. రాబోయే అరవై రోజుల్లో రూ.60 వేల కోట్లను సమీకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ తదితర పెద్ద కంపెనీలతో పాటు ఆఫ్కాన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, వారీ ఎనర్జీస్, నివాబుపా హెల్త్ ఇన్స్యూరెన్స్ , వన్ మెబిక్విక్ సిస్టమ్స్, గరుడ కన్ స్ట్రక్షన్స్ కూడా రానున్నాయి.

ఐపీవో అంటే..

కంపెనీలు తమ వ్యాపారాన్ని విస్తరించడం, ఉత్పత్తిని పెంచడం కోసం మూలధనం చాలా అవసరం. అందుకే అవి ఐపీవోకు వచ్చి తమ వాటాలను ప్రజలకు విక్రయిస్తాయి. దీని ద్వారా మూలధనాన్ని సమకూర్చుకుని వ్యాపార విస్తరణకు ఉపయోగించుకుంటాయి. ఐపీవో లో వచ్చిన సొమ్మును వ్యాపార విస్తరణకు ఎలా ఉపయోగిస్తామనే విషయాన్ని కూడా ఆయా కంపెనీలు తెలియజేస్తాయి. సెక్యూరిటీ ఎక్స్చేంచ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) అనుమతి తీసుకుని ఐపీవోకు రావాల్సి ఉంటుంది.

హ్యుందాయ్ మోటార్ ఇండియా




దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ మోటార్ కంపెనీ అనుబంధ సంస్థ ఇది. అక్టోబర్ లో ఐపీవోకు వచ్చే అవకాశం ఉంది. దీని ద్వారా రూ.25 వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో ఇప్పటి వరకూ జరిగిన వాటిలో ఇదే పెద్ద ఐపీవో. ఇప్పటి వరకూ ఈ రికార్డు ఎల్ఐసీ పేరుమీద ఉంది. అప్పట్లో ఆ సంస్థ ఐపీవోలో రూ.21 వేల కోట్లు సేకరించింది.

స్విగ్గీ




ప్రముఖ ఆన్ లైన్ ఫుడ్ సరఫరా కంపెనీ అయిన స్విగ్గీ ఐపీవోకు రానుంది. దీని ద్వారా రూ.10,414 కోట్ల సేకరించాలని చూస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో ఈ మొత్తం సేకరించనుంది.

ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ



ప్రభుత్వ యాజమాన్యంలోని ఎన్టీపీసీ సంస్థకు చెందిన పునరుత్పాదక ఇంధన విభాగం ఇది. ఈ కంపెనీ నవంబర్ లో ఐపీవోక రానుంది. దాదాపు రూ.10 వేల కోట్లు సేకరించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

పన్ను చెల్లింపుదారులకు

# గుడ్ న్యూస్..

ఈ గడువు పొడిగింపు




ఆదాయ పన్ను చెల్లింపుదారులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. 2023-24 సంవత్సరానికి సంబంధించి వివిధ ఆడిట్ నివేదికల దాఖలు తేదీని పొడిగించాలని నిర్ణయించినట్లు అధికారిక ప్రకటనలో తెలిపింది. దీని చివరి తేదీ సెప్టెంబర్ 30 ఉండగా, దీనిని అక్టోబరు 7, 2024 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. సర్క్యూలర్ ప్రకారం అవసరమైన నివేదికలను ఎలక్ట్రానిక్‌గా సమర్పించడంలో పన్ను చెల్లింపుదారులు, ఇతర సంస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీబీడీటీ వెల్లడించింది.

# దిగొచ్చిన బంగారం ధరలు

ఇంటర్నెట్ డెస్క్: బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి గుడ్ న్యూస్.. దేశంలో ధరలు సోమవారం స్వల్పంగా తగ్గాయి. 10 గ్రాముల పసిడి 22 క్యారెట్ల బంగారం ధర రూ.10 దిగొచ్చి.. రూ. 70,940కి చేరింది. ఆదివారం రూ.70,950గా ఉంది. గ్రామ్ ధర ప్రస్తుతం 7,094గా ఉంది. మరోవైపు 24 క్యారెట్ల బంగారం(10గ్రాములు) ధర సైతం రూ.10 దిగొచ్చి.. రూ. 77,390గా కొనసాగుతోంది. ఆదివారం ఈ ధర రూ.77,400గా ఉండేది.1 గ్రామ్?గోల్డ్ ధర రూ. 7,739గా ఉంది.దేశంలోని చాలా ప్రాంతాల్లో దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల పసిడి ధర రూ. 71,090, 24 క్యారెట్ల ధర రూ. 77,540గా ఉంది.

హైదరాబాద్‌లో..

భాగ్యనగరంలో ప్రస్తుతం 22 క్యారెట్ల గోల్డ్?ధర రూ. 70,940గా ఉంది. 24 క్యారెట్ల పసిడి ధర రూ. 77,390 వద్ద కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు ఉన్నాయి.

వెండి ధరలు..

కేజీ వెండి ధర రూ.100 తగ్గి రూ. 94,900గా కొనసాగుతోంది. క్రితం రోజు ఈ ధర రూ. 95,000గా ఉండేది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 1,00,900 పలుకుతోంది. వెండి ధరలు కోల్‌కతాలో రూ.?94,900, బెంగళూరులో రూ. 88,100గా ఉంది.

## గాయత్రిలో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ






**పెద్దపల్లి, సెప్టెంబర్ 30(నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, పర్యావరణాన్ని రక్షిద్దాం అని,చెత్తని మురుగు కాలువలో వేయొద్దని, చెత్త డబ్బాలు వినియోగించాలని,ఇంటి ఆవరణలో నీటినిల్వలు ఉండకుండా చూడాలని, డెంగ్యూ మలేరియా వ్యాధులను తరిమి కొడదామని, ప్లాస్టిక్ నిషేధం మరియు పర్యావరణాన్ని కాపాడాలని మనందరం పరిశుభ్రతతో పర్యావరణాన్ని కాపాడటంలో భాగస్వాములమయితే మన బాపూజీ గారు కలలు కన్న స్వచ్ఛభారత్ నిజం చేయాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్.ఏ. సమద్,ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు వినతి

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):**
బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో మంగళవారం ఉదయం10:00 గంటలకు పెద్దపల్లి జిల్లా పరిధిలోని రుణమాఫీ కాని రైతులకు,వెంటనే రుణమాఫీ చేయాలని కోరుతూ,రైతులకు మద్దతు గా పెద్దపల్లి జిల్లా కలెక్టరుకు వినతి పత్రాన్ని సమర్పించనున్నారు. రుణమాఫీ కానీ రైతులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, తరలివచ్చి, రైతులకు అండగా నిలిచి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి,పుట్ట మధుకర్, కోరుకంటి చందర్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తో పాటు పార్టీ మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు,మాజీ చైర్మన్లు, కార్పొరేటర్లు,మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపిటీసీ లు, సర్పంచ్ లు,మాజీ వార్డు సభ్యులు, చైర్మన్లు కన్వీనర్లుపాల్గొంటారు.

## టీచర్ కు ఘనంగా సన్మానం



**మంథని టౌన్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :**
ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా గత 37 సంవత్సరాలుగా సేవలందిస్తు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలు కొండెల శ్యామలను సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని గౌతమి నగర్ ప్రాథమిక పాఠశాలలో పదవి విరమణ వీడ్కోలు సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు,సహచర సిబ్బంది ఆమెను శాలువాలు,పూలదండలతో ఘనంగాసన్మానించారు. ఈసందర్భంగా శ్యామల మాట్లాడుతూ మంథని విద్యా క్షేత్రంలో నా పదవీ విరమణపొందడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు .ఉపాధ్యాయురాలిగా పదవి విరమణ పొందిన కానీ ప్రతి విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు కృషి ,సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు.

## కులమతాలకతీతంగా సోదర భావంతో మెలగాలి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30(నినాదం న్యూస్):**
కుల మతాలకతీతంగా సోదర భావంతో ప్రతి ఒక్కరు మెదలాలని తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,సుల్తా నాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ పేర్కొ న్నారు. సోమవారం మండల కేంద్రం లోని ఎస్సి కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్స వం నిర్వహిం చారు. కార్యక్రమంలో మాట్లాడు తూ నేటి ఆధునిక సమాజంలో అంటూ ముట్టు అనేది లేదని ప్రజలందరము కలివిడిగా ఉండాల ని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మా ట్లాడగాసమాజంలో అలాంటివి ఏమీ లేవని అం దరం కలిసి ఉంటున్నా మని దేవాలయాల నిషే ధాలు లాంటివి లేవని ప్రజలందరం ఆలయాల ప్రవేశాలుచేస్తున్నామని రెండు గ్లాసుల విధానం వంటివి ఏమీ లేవని అందరం సుఖ సంతోషాల తో ఉంటున్నామని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎ స్సై శ్రావణ్ కుమార్ రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్ర జలు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతకమ్మ పండుగ

### -ఆర్వి లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత సిహెచ్ మూర్తి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతకమ్మ పండుగ అని ఆర్ వి లిటిల్ కిడ్స్ ఇం గ్లీష్ మీడియం స్కూల్ అధినేత సిహెచ్ మూర్తి స్పష్టం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ఎలి గేడు మండలకేంద్రంలోనిఆర్ వీ లిటిల్ కిడ్స్ ఇం గ్లీష్ మీడియం లో బతుకమ్మ సంబరాలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెం ట్ సిహెచ్ మూర్తి మాట్లాడుతూ తెలంగాణ సం స్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పం డుగ అని అన్నారు. అలాగే విద్యార్థులకు,మహి ళలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిహెచ్ మూర్తితో పాటు,అధ్యాపక బృందం,విద్యార్థిని లు పాల్గొన్నారు.

# సహకార సంఘం సేవల విస్తరణకు హద్దులు లేవు

- సంఘం ద్వారా ఎలాంటి వ్యాపారాలైనా ఏర్పాటు చేసుకోవచ్చు
- మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- సర్వసభ్య సమావేశంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):**
సహకార సంఘం సేవలు, వ్యాపార విస్తరణకు ఎలాంటి హద్దులు గాని అవధులు గాని లేవని, సంఘం ద్వారా ఎలాంటి వ్యాపారాలైనా నిర్వహించుకోవచ్చని, వీటన్నింటిని ఉపయోగించుకొని ముందుకు సాగుతామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సోమవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 86వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరోనా లాంటి కష్టకాలంలో అనేక సవాళ్లను ఎదుర్కొని రైతులకు ఏ కష్టం రాకుండా వరి ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ఇళ్లలో నుంచి ఎవరూ బయటికి రాని సమయంలో తమ సిబ్బంది పోలీసుల లాఠీల దెబ్బలు సైతం తిని విజయవంతంగా వరి ధాన్యం వ్యాపారం నిర్వహించి సహకార సంఘం ఒక దిక్సూచిగా పనిచేసిందని అన్నారు. ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీ మేరకు మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమ ప్రభుత్వం రాగానే అతి తక్కువ సమయంలో రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ అమలు చేశారన్నారు. రేషన్ కార్డులు లేని వారికి ఫ్యామిలీ గ్రూపింగ్ జరుగుతుందని, త్వరలోనే 2లక్షల లోపు, ఆపై ఉన్నవారికి రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. మా సంఘంలో అర్హత గల 846మందికి రూ.6కోట్ల 83లక్షల 80 వేల 386 రైతుల రుణమాఫీ వివరాలు ప్రభుత్వానికి నివేదించగా, ఇందులో ఇప్పటి వరకు 433 మందికి రూ.2 కోట్ల 96లక్షల 86 వేల 623 రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని, ఇంకా 413మందికి రూ. 3కోట్ల 86లక్షల 93వేల 763జమ కావాల్సి ఉన్నదని అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సంఘం ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు, నాగారం శివారులో రైస్ మిల్లు నిర్మాణం, సంఘ పై అంతస్తులో భవన నిర్మాణానికి సభ ఏకగ్రీవంగా తీర్మాణించిదన్నారు. అలాగే సంఘంలో రైతులకు అంతర్జాల సేవలు అందించేందుకు కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. సంఘ కార్యాలయం వద్ద ఉన్న ఎరువుల గోదాంను మరో చోటికి మార్చే అంశాన్ని సంఘ పాలకవర్గంతో చర్చించి నిర్ణయిస్తామన్నారు. ఎన్నికల కోడ్ వల్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిగా పర్యవేక్షణ చేయలేకపోయామని, ఒకటి రెండు సెంటర్లలో కొందరు సెంటర్ ఇన్చార్జీల నిర్వాకం వల్ల కొన్ని తప్పులు జరిగిన మాట వాస్తవేమనని, అలాంటివి మరోమారు జరుగకుండా తగు చర్యలు చేపడతామని అన్నారు. మంథని ప్రాంతంలో క్రాప్ ఆలస్యంగా రావడం, అకాల వర్షాల మూలంగా రైస్ మిల్లర్లు వాటిని సాకుగా తీసుకొని ధాన్యంలో కోత విధిస్తున్నారన్నారు. మంత్రి సహకారంతో రైస్ మిల్లు నిర్మాణం, భవనం పై అంతస్తు నిర్మాణం చేపట్టుకుంటామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులు సమావేశంలో ఇచ్చిన సూచనలు తూచా తప్పకుండా పాటిస్తామని, సభ్యుల సహకారంతో సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. సంఘంలో దరఖాస్తు చేసుకొన్న ప్రతి రైతుకు రుణాలు సకాలంలో అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సింగిల్విండో మాజీ చైర్మన్, కెడిసిసి బ్యాంక్ మాజి ఉపాధ్యక్షుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అలాగే ప్రముఖ న్యాయవాది మాదాడి ప్రభాకర్ రెడ్డిని సంఘ చైర్మన్, పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ జమ ఖర్చులు చదివి వినిపించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గౌడ అన్నలకు కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ

- శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 30 (నినాదం):**
ఓదెల మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని సోమవారం రోజున తాటి వనంలో గౌడన్నలకు తాటి చెట్టు ఎక్కే కాటమయ్య సేఫ్టీ కిట్స్ శిక్షణ తరగతులను ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి,పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయమ్మ రావు ప్రారంభించారు. అనంతరం తాటి చెట్టు సేఫ్టీ కిట్టు ద్వారా ఎలా పైకి ఎక్కవచ్చునో ప్రభుత్వం నుండి వచ్చిన ట్రైనర్స్, ఎమ్మెల్యే తో కలిసి గౌడన్న లకు వివరించారు. గౌడన్నలకు కాటమయ్య రక్షణ కవచంతో ట్రైనర్ చెట్టును ఎక్కి చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, గౌడన్నలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని విజయరమణ రావు అన్నారు. తాటి చెట్లు ఎక్కడం కోసం సేఫ్టీగా ఉన్నాయని గౌడ సోదరులు శిక్షణ తీసుకొని చెట్లు ఎక్కాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌడన్నల కోసం చక్కటి ఆలోచనతో కాటమయ్య కిట్లను అందిస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన గౌడన్నలు. ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడన్నల కోసం తాటి చెట్లు ఎక్కే పరికరాలను పలు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి ఉన్న పరికరాలను, వాటి విధివిధానాలను గౌడన్నలకు ఏర్పాటుకు సహకరించిన బుర్ర వెంకటేశం కృతజ్ఞతలు తెలిపారు. గీత వృత్తిని నమ్ముకొని తాటి చెట్లు ఎక్కుతు చెట్టు పైననే ప్రాణాలు కోల్పోతున్న గౌడన్నల కోసం, ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను అందించి టెక్నికల్ కిట్టు ద్వారా ప్రాణాలు కోల్పోకుండా ఉండటం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల అభివృద్ధి కోసం ముందు చూపుతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,అన్నయ్య గౌడ్,ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డూ కల్తీ... హిందూత్వంపై దాడి : భాస్కరరావు



**పెద్దపల్లి,సెప్టెంబర్30(నినాదం):**
తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అందించే స్వామివారి పవిత్ర లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును వినియోగించడం యావత్ హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీనెయ్యి సరఫరా చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో శాంతియుత ర్యాలీ చేపట్టి జిల్లా అదనపు కలెక్టరుకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జెండా చౌరస్తా వద్ద భాస్కరరావు మాట్లాడుతూ,లక్షలాదిమంది భక్తుల మనోభావాలకు భంగం కలిగించడమేననీ,ఘోర అపచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఆలయ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం, అన్యమతస్తులను ఆలయ నిర్వహణలో అధికార స్థానాల్లో నియమించడం వల్ల ఈ ఘటన జరిగిందని అభిప్రాయపడ్డారు. హిందూ వ్యతిరేకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, తగిన బుద్ది చెపుతామని హెచ్చరించారు.

**సిట్టింగ్ జడ్జీచే విచారణ చేపట్టాలి..**
స్వామివారి లడ్డూలో జంతుకొవ్వు వినియోగిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర,నిష్పక్షపాత న్యాయ విచారణ సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే హిందూ దేవాలయాలపై తమ నియంత్రణను నిలిపివేయాలని,హిందూ సమాజమే సొంతగా ధార్మిక సంస్థలను నిర్వహించడానికి అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ అమర్ నగర్,శివాజీ చౌరస్తా, మెయిన్ రోడ్డు మీదుగా జెండా, కమాన్ వరకు కొనసాగింది. ర్యాలీలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవిందర్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్,మంచాల వరప్రసాద్, జుంజుపెల్లి దిలీప్,మాతృశక్తి సంయోజిక తార ఠాగూర్,మద్దెల శ్రీను, శివంగారి సతీష్,రాజం మహంత, మణికంఠ,చారి,తదితరలు పాల్గొన్నారు.

## చెరువులను సంరక్షించాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):**
చెరువు శిఖాలను ఆక్రమణకు గురికాకుండా సం రక్షించాలని పెద్దపెల్లి జిల్లా స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ అరుణశ్రీ కి సుల్తానాబాద్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కలు వల శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. సు ల్తానాబాద్ పరిధిలోని ఊర చెరువు,దాని అను బంధం కుంటలు ఆక్రమణకు గురైనందున వాటి ని పరిశీలించి శిఖం హద్దురాళ్ళు ఏర్పాటుచేసి చెరువులను సంరక్షించాలని కలెక్టర్ ను కోరారు. ఊర చెరువు అనుబంధకుంటలపై 300 కుటుం బాలు ఆధారపడి చేపలు పట్టుకొని జీవనోపాధి పొందుతున్నాయి. కావున చెరువులు కుంటలు అక్రమనకు గురికాకుండా తగు చర్యలు చేపట్టి సంరక్షించాలని అదనపు కలెక్టర్ కు విన్నవించా రు. గుర్తుతెలియని దుండగులు మత్తడిని ధ్వం సం చేశారని తిరిగి పునర్నిర్మానం వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కలవల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చొప్పరి అంజ య్య, కార్యదర్శి జరిగే శ్రీనివాస్, డైరెక్టర్లు, అంజ య్య, రాజు,తిరుపతి,వెంకటేశం, రమేష్, విశ్వ నాథములతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30(నినాదం న్యూస్) :**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామపంచాయతీకి చెందిన బర్గే ముక్తాబాయి తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన మమ్మిడి జ్యోతి తన సదరం సర్టిఫికెట్ బ్లాక్ లిస్టులో పెట్టడం వలన దివ్యాంగ పెన్షన్ రావడం లేదని, పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం లక్ష్మీ నగర్ కు చెందిన దుర్గం శ్యామ్ రావు తమ కాలనీలో విద్యుత్ తీగలు వేలాడుతున్నందున విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి సరి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్-టి మండలంలోని శివాపురం, పాతట్లగూడ, షేక్ అహ్మద్ గూడ గ్రామస్తులు తాము నిత్యవసరాలు తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని, తమ గ్రామంలో ఎఫ్. పి. షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం మాలిని గ్రామానికి చెందిన సుర్పం సంతోష్ తాను గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకుడిగా పని చేస్తుండగా తొలగించారని తిరిగి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం మెట్లగూడ గ్రామానికి చెందిన ఎనగందుల సంజీవ్ తనకు పరుగు సేవల కింద ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన సల్మా బేగం తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం అడదాస్నాపూర్ గ్రామానికి చెందిన మడవి తుకారం తన భూమికి సంబంధించి సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన ఎండి. అహ్మద్ ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో మ్యుటేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ కేంద్రంలో మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30(నినాదం న్యూస్ ):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి లో డీజిల్ కొరత పేరుతో జనరేటర్ ను నడపడం లేదనిసోమవారం రోజున సీపీఎం నాయకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్ మాట్లాడుతూ, జనరేటర్ నడపడానికి డీజిల్ కొరత ఉందనే సాకుతో జిల్లా ఆసుపత్రిలో జనరేటర్ నడపడం లేదని,అదే విధంగా డయాలసిస్ కేంద్రంలో విద్యుత్ సరఫరా లేక రోగులకు చీకట్లో వైద్యం అందిస్తున్నారు తెలిపారు. దీని వలన రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ అదే విధంగా డయాలసిస్ కేంద్రంలో డయాలసిస్ రోగులకు రక్తం పెరుగుదలకు సంబంధించిన ఇంజక్షన్ లు ఐరన్ ఇంజెక్షన్ లు, కాల్సియం గోళీలు అందుబాటులో లేక రోగుల బయట కొనుకొనే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం కల్పించాలని అదే విధంగా డయాలసిస్ రోగులకు మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనీ తెలిపారు. స్పందించిన కలెక్టర్ ఆసుపత్రిలో డీజిల్ కొరత పై అదే విధంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు భోజనం,వైద్య సౌకర్యాల పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందజేయాలని అడిషనల్ కలెక్టర్ (లోకల్ భాడి ) గారిని ఆదేశించారు. సీపీఎం వినతి పత్రం .ఇచ్చిన వారిలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు గోడిసెల.కార్తిక్. జె.రాజేందర్ ఉన్నారు.

## గ్రామీణ స్థాయిలో పోక్సోఅత్యాచార నిరోధక చట్టాలపై అవగాహన కల్పించాలి

### -కలెక్టర్, ఎస్పీలకు వినతి



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30( నినాదం న్యూస్):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో,జైనూర్ ఘటన మరువకముందే 27వ తేదీన ఆసిఫాబాద్ మండలం బురుగుడ గ్రామంలో 8వ తరగతి చదువుతున్న 14 సంవత్సరాల బాలిక పై అదే గ్రామానికి చెందిన బొమ్మన సాగర్ అనే వ్యక్తి లైంగిక దాడికి ఒడి గట్టాడు. ఈ కేసు విషయం లో ప్రత్యేక దృష్టి సారించి ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి త్వరితగతిన శిక్ష పడేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ , ఎస్పీ లకి బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ సోమవారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ ఈ ఏడాది లోనే జిల్లాలో 17 అత్యాచార కేసులు, 18 పోక్సో కేసులు నమోదయ్యాయనీ మనం సూక్ష్మం గా పరిశీలిస్తే ఈ దుర్మార్గపు ఘటనలకి కారణం మాధకద్రావ్యాలు, మద్యం మరియు చట్టాల పై అవగహన లేకపోవడం అనేది గమనించదగ్గ విషయమన్నారు. ఇటువంటి మానవ మృగాలు వలన, ముక్కుపచ్చలారని పసికందుల మాన ప్రాణాలకి రక్షణ లేకుండా పోయిందని ఇలా విచక్షణ రహితంగా వ్యవహరించే దుండగులకి ఇప్పుడున్న శిక్షలు దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా ఉన్నాయని . పోలీస్ డిపార్ట్మెంట్ ఈ కేసుల్లో నిందితుల పై కఠినంగా వ్యవహరించాలని, ప్రత్యేక చొరవ తీస్కొని జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు చైతన్య పడేలా పొక్సో, అత్యాచార నిరోధక చట్టాలపై అవగాహనా కార్యక్రమలు చేపట్టలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోగలరని మనవి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు బొట్టుపల్లి సాయి కృష్ణ, అనుమాండ్ల శ్రీకాంత్ గాజర్ల శైలందర్ ఉన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్

**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 30(నినాదం న్యూస్ ):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో,టాస్క్ ద్వారా నిర్వహించే జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ రీజినల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ సోమవారం రోజున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబర్ 01న జిల్లా కేంద్రంలోని టాస్క్ రీజినల్ సెంటర్ కార్యాలయం (పాత కలెక్టర్ భవనం) లో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ జాబ్ మేళాను డిగ్రీ పూర్తి చేసి వయసు 30 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. కావున జాబ్ మెలకు నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కనీస వేతనాల జీవోలను సవరించాలి

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి - కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయు ధర్నా



**పెద్దపల్లి, సెప్టెంబర్ 30 (నినాదం):** కనీస వేతనాల జీవోలను సవరించి నెలకు రూ.26వేలుగా నిర్ణయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పరిశ్రమల్లో, సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాల జీవోలను సవరించి నెలకు 26 వేలుగా నిర్ణయించాలని,అందుకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేసి, అందులో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,శాశ్వత విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే వివిధ రంగాల కార్మికులకు వేతనాలు పెంచుతామని, పర్మినెంట్ చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ డీసీఎల్ స్థాయి కార్మిక శాఖ అధికారిని నియమించకపోవడం సరైనది కాదని, వెంటనే డిసియల్ స్థాయి అధికారులు నియమించి కార్మిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వెంటనే నిర్మించాలని, రామగుండం కార్పొరేషన్ సి క్యాటగిరి నుండి బి కేటగిరికి మార్చాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీతో యాజ మాన్యం చేసుకున్న ఒప్పందాల్లోని ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని, కార్మికులందరికీ అలవెన్సులు చెల్లించాలని సూచించారు. మెడి కల్ టెస్టులు పోలీస్ వెరిఫికేషన్ పేరుతో ఎన్‌టిపిసి యాజ మాన్యం, కాంట్రాక్ట్ కార్మికులను వేధించే చర్యలు మానుకోవాలని, ఒక సంవత్సరానికి గేట్ పాస్ చేయాలని డిమాండ్ చేశారు, సింగ రేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, 2022లో 18 రోజుల సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మిక సంఘాలతో చేసుకున్న ఒప్పందంలోని అంశాలను అమలు చేయాలని, మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, పెండింగ్ జీతాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని, అందుకు అవసరమైన కొత్త కార్మికులను నియమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఫైన్సు, చాలాన్సు తగ్గించాలని అన్నారు, ఆర్ ఎఫ్‌సిఎల్‌లో కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు పని చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

పై సమస్యల పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగం వెంటనే తగు చర్యలు తీసుకొని, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి, కాంట్రాక్టు, నాన్ పర్మినెంట్ కార్మికులకు న్యాయం చేయాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి,ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి, ఎం, రామాచారి, సహాయ కార్యదర్శులు తాండ్ర అంజయ్య, సిపెల్లి రవీందర్, జిల్లా నాయకులు నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# రైతుల సహకారంతోనే సంఘాల అభివృద్ధి

## పండించిన ప్రతి గింజను కొనే బాధ్యత ప్రభుత్వానిదే - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





**సుల్తానాబాద్, సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్):** రైతుల సహకారంతోనే సంఘాల అభివృద్ధి జరు గుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు స్పష్టం చేశారు.సోమవారం సు ల్తానాబాద్, చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 129వ సర్వసభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్లు, శ్రీగిరి శ్రీనివాస్, దేవరనేని మోహన్ రావు అధ్యక్షత నిర్వహిస్తున్న ఈ సమా వేశానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు,కెడిసిసి బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు ముఖ్య అతిథిగా హాజరైనారు.అంతకు ముందు చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో సుల్తానాబా ద్ మండలం,మియ్యాపూర్ గ్రామంలో ఆ ప్రాంత రైతుల కోసం నూతనంగా నిర్మించిన గోదాం ను కేడీసిసి అధ్యక్షులు కొండూరి రవీందర్ రావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గత 10 సంవత్సరాల పాలనలో బి.ఆర్.ఎస్ ప్ర భుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని అన్నారు. రైతుల బాధలు పట్టించుకోలేదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమా ఫీ చేయని ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని కనీసం రైతుల వడ్డీ మాఫీ చేసిన దాఖలాలు లే వన్నారు. ప్రస్తు తం బావ బావమరుదులు రాష్ట్ర రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరే షన్ సభలో స్పష్టంగా హామీ ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని అన్నారు. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు లక్షల రూపా యల రుణ మాఫీ చేసి చూపించామని కొ న్ని సాంకేతిక కారణాల వల్ల అక్కడక్కడ రుణ మాఫీ కానీ రైతులకు త్వరలోనే రుణమాఫీ చేస్తా మని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న 119 ని యోజ కవర్గాలలో ఎక్కడికైనా వచ్చి నిరూపించే దమ్ముందని పేర్కొన్నారు. కేవలం కల్లబొల్లి మాటలతో కాలం గడిపే వారి మాటలు నమ్మ వద్దని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం పంటకు 500 రూపాయల బోనస్ ఇచ్చి తీరుతామని పేర్కొ న్నారు. గతంలో రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి అనేక ఇబ్బందులు పెట్టి కటింగ్ లు పెట్టిన చరిత్ర మీదని కమిషన్లకు కక్కుర్తి పడిన ప్రభు త్వం మీది అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక్కకిలో కూడా కటింగ్ చేయకుండా రైతుల వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతులు కొనుగోలు కేంద్రా లలో విక్రయించిన ఐదు రోజుల్లోనే తమ బ్యాం కు ఖాతాలో డబ్బు లు జమ అవుతున్నా యని పేర్కొన్నారు. రైతులను మోసం చేసే పార్టీ తమది కాదని రైతన్నలను రాజును చేయడమేల క్ష్యంగా పనిచే స్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రైతులు ఏ పంట పండించిన కొనుగోలు చేస్తామని సన్నరకం దొడ్డురకం అంటూ వంకలు పెట్టే ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. రైతు కూలీలకు సైతం రైతులకు అందించే విధంగానే నెలకు 1000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని పేర్కొన్నారు. నిండు అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రతి సవాలు చేసిన వ్యక్తిని అని తాను అసెంబ్లీలో మాట్లాడినప్పుడు ఏ ఒక్క ప్రతిపక్ష ఎమ్మెల్యే సమాధానం చెప్పలేదని తాను ఉన్నదే రైతుల ప్రజల సేవ చేసేందు కుకనీ ఎమ్మెల్యే పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మినుపల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, వెగోలం అబ్బయ్య గౌడ్ చిలుక సతీష్, మేకల పోచలు, బ్యాంకు అధికారులు, సుల్తానాబాద్ చిన్నకల్వల సింగల్ విండో డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## జనవాసాల్లో సంచారం...
## అట్ట ముక్కలే ఆహారం



పశువుల జీవన విధానం మారింది. అడవులు, మైదాన ప్రాంతాలకు మేత కోసం వెళ్లాల్సిన పశువులు జనవాసాల్లో సంచరి స్తున్నాయి. దీనికి కారణం పశుపోషకుల నిర్వాకమే. తమవేనని చెప్పుకోవడం తప్ప వాటి ఆలనా.. పాలనా పట్టించుకోవడం లేదు. ఫలితంగా మంథని, గోదావరిఖని, పెద్దపల్లి పట్టణాల్లో రోడ్ల పైనే తిరుగుతున్న పశువులు అరటి తొక్కలు, అట్టముక్కలతో కడుపునింపు కుంటున్నాయి. - కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్:

## ఐటి శాఖమంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**మంథని టౌన్ సెప్టెంబర్ 30 (నినాదం న్యూస్) :** ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీస్ అండ్ ఇన్సూరెన్స్ (బి ఎఫ్ ఎస్ఐ) కోర్స్‌ను ప్రవేశ పెట్టినందుకు ఎన్ఎస్‌యుఐ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో అత్యుత్తమ కోర్స్‌ను విద్యార్థులకు అందిచలన్న మంత్రి ఆశయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూఉన్నానని అన్నారు. మంథని నియోజకవర్గంలోని విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరు కుంటున్నానని తెలిపారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండు గను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ విద్యార్థినులతో కలిసి బతుకమ్మ లను తీరొక్కపూలతో అందంగా తీర్చిదిద్ది ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా, అధ్యాపకులు, విద్యార్థిని,,విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

**జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ములుగు జిల్లా రామచంద్రాపురం భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జీ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ తో కలిసి రామచంద్రాపురం గ్రామస్తులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన భూ సమస్యల గుర్తింపు విషయంలో గతంలో దరఖాస్తులు స్వీకరించడం జరిగినదని, దాదాపు 500లకు పైబడిన దరఖాస్తులు కంప్యూటరీకరణ కూడా జరిగినట్లు తెలిపారు. గతంలో దరఖాస్తులు చేయని రైతుల భూసమస్యలను గుర్ధించుటకు వారి నుండి మాత్రమే దరఖాస్తులను స్వీకరించుటకు ప్రత్యేక బృందాలు రామచంద్రాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద దరఖాస్తులను స్వీకరించాలని ఆయన తెలిపారు. ఈ బృందాలు వారికి కేటాయించిన గ్రామ పంచాయతీల్లో ఈ నెల 01నుండి 03 వరకు పర్యటించి తదనంతరం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేస్తారని అన్నారు. నివేదికల ఆధారంగా సమస్యలను దశల వారిగా పరిశీలించి భూమిపై హక్కులను కల్పించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కొన్ని అంశాలపై ప్రభుత్వంకు నివేదిక పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## మిథున్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

### ప్రధాని మోడీ అభినందనలు



మన దేశంలో సినీ రంగానికి సంబంధించి ప్రతిష్ఠాత్మకంగా భావిం చే అవార్డుల్లో 'దాదా సాహెబ్ ఫాల్కే' ప్రధాన మైనది. ఈ ఏడాది అవార్డుకు ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్టు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తాజాగా ప్రకటించింది. అక్టో బర్ 8న జరగనున్న జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కేంద్ర, సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ పోస్ట్ పెట్టారు. మిథున్ చక్రవర్తి అద్భుతమైన సినీ ప్రయాణం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. భారతీయ చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలు గుర్తించి ఈ ఏడాది దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం ఆయనకు అందించాలని జ్యూరీ నిర్ణయించిందని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. మిథున్ చక్రవర్తికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ చలన చిత్ర రంగానికి ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి చేసిన అపారమైన సేవలను గుర్తించి ఆయనకు ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించడం ఆనందంగా ఉంది. విభిన్నమైన నటనతో ఆయన ఎన్నో తరాలను అలరించారు. ఎంతోమంది అభిమానాన్ని పొందారు. ఆయనకు నా అభినందనలని ప్రధాని పేర్కొన్నారు. ఈ పురస్కారానికి తాను ఎంపిక కావడంపై మిథున్ ఆనందం వ్యక్తంచేశారు. మాటలు రావడం లేదు. ఇలాంటి గొప్ప విజయాన్ని నేను అస్సలు ఊహించలేదు. చాలా సంతోషంగా ఉన్నా. నా కుటుంబానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు దీనిని అంకితం చేస్తున్నానని తెలిపారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన మిథున్ చక్రవర్తి.. బాలీవుడ్‌లో ఎన్నో చిత్రాల్లో యాక్ట్ చేసి పేరు ప్రఖ్యాతులు సొంతం చేసుకున్నారు. హీరోగానే కాకుండా సహాయనటుడు, విలన్‌గా కూడా ఆయన ఎంతోమంది స్టార్ హీరోల చిత్రాల్లో నటించారు. 1976లో 'మృగాయ'తో నటుడిగా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. 'ముక్తి', 'బన్సారీ', 'అమర్‌దీప్', 'ప్రేమ్ వివాహ్', 'భయానక్', 'కస్తూరి', 'కిస్మత్', 'మే ఔర్ మేరా సాథీ', 'సాహస్', 'వాంటెడ్', 'బాక్సర్', 'త్రినేత్ర', 'దుష్మన్', 'దలాల్', 'భీష్మ', 'సుల్తాన్', 'గురు', 'కిక్', 'బాస్', డిస్కోడాన్సర్ వంటి చిత్రాలు ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టాయి. హిందీ, బెంగాలీ చిత్రాలతోపాటు కన్నడ, తెలుగు, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లోనూ ఆయన నటించారు. 'గోపాల గోపాల'తో తెలుగు వారికి సుపరిచితమయ్యారు. ఇందులో ఆయన ప్రతినాయకుడిగా కనిపించారు. అనంతరం 'మలుపు' అనే టాలీవుడ్ మూవీలోనూ ఆయన యాక్ట్ చేశారు. 'ఐ యామే డిస్కో డాన్సర్' అన్న పాటతో దేశవిదేశాల్లో గుర్తింపు తెచ్చుకొన్నారు. ఈ ఏడాది ఆరంభంలో ఆయనకు పద్మభూషణ్ అవార్డును కేంద్రం అందజేసింది.

## తండేల్‌లో నాగచైతన్య...

# సాయిపల్లవి డ్యాన్స్ సాంగ్






నవ యువ సామ్రాట్ నాగచైతన్య, లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి జంటగా నటిస్తోన్న రెండో చిత్రం 'తండేల్' పాన్ ఇండియాగా రూపొందు తున్న ఈ మూవీకి కార్తికేయ2 ఫేం చందూ మొండేటి దర్శకత్వం వహిస్తుండగా అల్లు అర వింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మించారు. శ్రీకాకుళం జిల్లా డి.మచ్చిలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ తండేల్ సినిమాను తెరకెక్కించడం విశేషం. వాస్తవ ఘటనలతో రూపొందిస్తున్న ఈ సినిమాలో ఇద్దరు ప్రేమికుల మధ్య వారి జీవితాల్లో సంభవించిన పరిస్థితులు, భావోద్వేగాలు ఇతర పరిస్థితులను చాలా గ్రిప్పింగ్‌గా, ఆకర్షణీయంగా తెరపై మలుస్తున్నాడు దర్శకుడు చందు మొండేటి. అదేవిధంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాకుళంలోని పురాతన శివాలయం శ్రీముఖ లింగం సన్నిధిలో ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలను ప్రేరణగా తీసుకుని ఈ సినిమా కోసం మును పెన్నడూ చూడని రీతిలో ఓ ప్రత్యేక శివరాత్రి పాటను ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలో ఇప్పటికే శివరాత్రి ఉత్సవ వైభవాన్ని తెలియజేసేలా భారీ సెట్టింగ్‌లు మరియు అత్యంత వ్యయంతో అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించగా శేఖర్ మాస్టర్ నృత్య దర్శకత్వంలో ఓ పాటను చిత్రీకరించారు. ఈ పాటలో నాగ చైతన్య, సాయి పల్లవిలతో పాటు వేలాది మంది డ్యాన్సర్‌లతో కలిసి డ్యాన్స్ చేశారు. అయితే ఈ పాట నాగ చైతన్య సాయి పల్లవిల కెరీర్‌లోనే మోస్ట్ స్పెషల్ సాంగ్స్ లో ఒకటిగా ఉండబోతుండగా దసరా పర్వదినం సందర్భంగా త్వరలోనే ఈ సాంగ్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర యూనిట్ ప్రయత్నం చేస్తోంది. ఈ మేరకు తాజాగా పాట షూటింగ్ సందర్భంగా తీసిన ఫొటోలను మేకర్స్ విడుదల చేశారు. కాగా ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేసేందకు రెడీ అవుతున్నారు. త్వరలోనే అధికారికంగా రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేయనున్నారు.

# మిథున్‌కు తోటి నటుల ప్రశంసలు

## ఫాల్కే అవార్డుపై పవన్, బాలయ్య హర్షం



అత్యంత ప్రతిష్టాత్మకమైన 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డుకు ఎంపికైన మిథున్ చక్రవర్తికి ప్రస్తుతం శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీ డిప్యూటీ సీఎం మరియు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మిథున్ చక్రవర్తికి అభినందనలు తెలుపుతూ ఓ ప్రకటనను విడుదల చేశారు. ప్రముఖ నటులు, రాజ్యసభ సభ్యులు మిథున్ చక్రవర్తిగారికి దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం ప్రదానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషాన్ని కలిగించింది. మిథున్ చక్రవర్తిగారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. హిందీ, బెంగాలీ చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేశారు. 80వ దశకంలో దేశవ్యాప్తంగా యువతపై ఆయన ప్రభావం ఉంది. 'డిస్కో డ్యాన్సర్' చిత్రం ద్వారా ఆయన నృత్య శైలులు ఉర్రూతలూగించాయి. 'ఐ యామ్ ఏ డిస్కో డ్యా న్సర్...' అనే పాటను ఎవరూ మరచిపోలేరు. అని పేర్కొన్నారు. నటసింహం నందమూరి బాలకృష్ణ 'దాదా సాహెబ్ ఫాల్కే' పురస్కారానికి ఎంపికైన మిథున్ చక్రవర్తికి అభినందనలు తెలుపుతూ ఓ లేఖను విడుదల చేశారు. ఇందులో.. విలక్షణ నటుడు, మిత్రుడు మిథున్ చక్రవర్తికి ప్రతిష్ఠాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించడం హర్షించదగ్గ విషయం. తొలి చిత్రం 'మృగయా' తోనే నటునిగా తనదైన బాణీ పలికించి, జాతీయ స్థాయిలో ఉత్తమ నటునిగా నిలిచారు మిథున్ చక్రవర్తి. ఆరంభంలో వాస్తవ చిత్రాలతో సాగినా, తరువాత బాలీవుడ్ కమర్షియల్ మూవీస్‌లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపా దించారు మిథున్. ముఖ్యంగా 'డిస్కో డాన్స్'కు మిథున్ చక్రవర్తి విశేషమైన పేరు సంపాదించి పెట్టారు. మిథున్ చక్రవర్తితో నాకు చిత్రబంధం ఉంది- అదెలాగంటే నేను సోలో హీరోగా బయటి సంస్థల చిత్రాలలో నటించడానికి తొలిసారి కెమెరా ముందుకు వచ్చిన చిత్రం 'డిస్కో కింగ్'. ఈ చిత్రానికి మిథున్ చక్రవర్తి హిందీ సినిమా 'డిస్కో డాన్సర్' ఆధారం. అలా మా ఇద్దరికీ చిత్రబంధం ఉంది. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యుత్తమమైన 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డుకు ఎంపికైన మిథున్ చక్రవర్తికి నా హృదయపూర్వక శుభాభినందనలు. మిథున్ నటునిగా మరెన్నో విలక్షణమైన పాత్రలలో మురిపిస్తూ సాగాలని ఆశిస్తున్నాను..' అంటూ నందమూరి బాలకృష్ణ ఈ లేఖలో పేర్కొన్నారు.

నినాదం సినిమా

## జీబ్రా మూవీ టీజర్ విడుదల



యువ నటుడు సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జీబ్రా' లక్ ఫేవర్స్ ది బ్రేవ్.. అన్నది ఉపశీర్షిక. ఈ సినిమాకు ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తుండగా.. ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ టీజర్ చూస్తుంటే యాక్షన్ క్రైమ్ కామెడీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మత్తు వదలరా ఫేం సత్య కూడా టీజర్‌లో మరోసారి నవ్వులు పూయించాడు. ప్రియా భవానీ శంకర్ , జెన్నిఫర్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రంలో పుష్ప సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) విలన్ పాత్రలో నటిస్తున్నాడు. సునీల్ సత్యరాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## నారాయణమంత్రంపై కీరవాణి ఆడియో

### అభినందించిన డిప్యూటి సిఎం పవన్



ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం. ఎం. కీరవాణికి ధన్యవాదాలు తెలుపుతూ ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓ ప్రకట నను విడుదల చేశారు. తిరుమల మహా ప్రసాదం అయిన లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై పవన్ కళ్యాణ్ ఈ ఆవేదన నిమిత్తం ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన విషయం తెలిసిందే. ప్రాయశ్చిత్త నిమిత్తం అంతా నారాయణ మంత్రం పఠిస్తున్నారు. అలా నారాయణ మంత్రం పఠించే వారందరి కోసం సంగీత దర్శకుడు కీరవాణి ఓ ఆడియో రికార్డ్ చేశారు. ఆడియో రికార్డ్ చేసిన కీరవాణికి, ఆయన టీమ్‌కు ధన్యవాదాలు తెలుపుతూ.. జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ అధికారికంగా ఓ ప్రకటనను విడుదల చేశారు. అందులో.. 'ఓం నమో నారాయణాయ' మంత్రాన్ని ప్రజానీకం పఠించేందుకు అనువుగా ఆడియో రికార్డు రూపొందించిన ప్రముఖ సంగీత దర్శకులు ఎం.ఎం. కీరవాణిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి విని యోగం భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరికీ తీవ్ర ఆవేదన కలిగించింది. ఈ ఆవేదన నుంచే ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించాను. ఈ దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులతో పాటు ధార్మిక విశ్వాసాలు కలిగినవారందరూ ఆలయాల్లో పూజలు, హోమాలు, భజనలు చేస్తున్నారు. వారంతా ఓం నమో నారాయణాయ మంత్రం పఠిస్తున్నారు. అందుకు అనువుగా కీరవాణి ఆడియో రికార్డు చేశారు. భక్తి భావంతో సాగింది. ఇందులో భాగం పంచుకున్న సంగీత కళాకారులకి, సాంకేతిక నిపుణులకి ధన్యవాదాలు. ధర్మో రక్షతి రక్షిత:' అని పేర్కొన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741